


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గుంటూరు పల్నాడు

ఆదివారం 30 నవంబర్ 2025 - పేజీలు 10


## వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

- అధికారుల తీరుపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం



తెనాలి, మేజర్ న్యూస్ : మున్సిపల్ కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. ఇంజనీరింగ్ అధికారులు, పట్టణ ప్రణాళికా విభాగం అధికారుల తీరుపై పలువురు కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తంచేశారు. పట్టణంలో కుక్కల నియంత్రణలో ప్రజారోగ్య శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్ పర్సన్ తాడిబోయిన రాధిక అధ్యక్షతన కౌన్సిల్ హాలులో శనివారం జరిగింది. తెనాలి పట్టణంలో అనధికార భవన నిర్మాణాలు ఏకపక్షంగా జరుగుతున్నాయి. కొన్నింటిని మాత్రమే అడ్డుకోవటం ఏమిటని వైస్ చైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి,కౌన్సిలర్లు తాడిబోయిన రామయ్య, మొఘల్ ఆహ్మద్ బేగ్‌లు ప్రశ్నించారు. తన వార్డులో ఒకే రోడ్డులో ఒక బిల్డింగ్‌ను చూసిచూడనట్లుగా వదిలేసి మరో దానిని అడ్డుకోవటమేమిటని ఇది నిబంధనలలో ఎక్కడ ఉందంటూ మాలేపాటి అగ్రహం వ్యక్తం చేశారు. ఇది మంచి పద్ధతికాదని బీపీఎస్ అమలులోకి వచ్చిన నేపథ్యంలో

### కుక్కల సమస్యకు శాశ్విత పరిష్కారం చూపరా?

తెనాలి పట్టణంలో కుక్కల సమస్య అధికంగా ఉంది, ప్రతిరోజు 20 మందిని అవి కరుస్తున్నాయి. వాటి నియంత్రణకు ఏమి చర్యలు తీసుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. కుక్కల శస్త్ర చికిత్సలను పదిరోజుల్లో ప్రారంభించనున్నట్లు ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా యేసుబాబు తెలిపారు. ఇంతలో వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ లేచి తన ఇంటి ముందు ఉన్న వీధి కుక్క 14 పిల్లల్ని పెట్టిందని సంతానోత్పత్తి శస్త్ర చికిత్సలు చేస్తుంటే ఎందుకు అవి పిల్లల్ని పెడుతున్నాయని ప్రశ్నించారు. శస్త్ర చికిస్తలు లోపభూయిష్టంగా జరుగుతున్నాయనే అనుమానం కలుగుతుందని ఆయన తెలిపారు. పట్టుకున్న కుక్కల్ని వదిలేయకుండా షెల్టర్‌లలో పెట్టాలని కౌన్సిలర్ ఆవుల కోటయ్య సూచించారు.

2లో

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన

-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

**మంగళగిరి, మేజర్ న్యూస్:** బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా పాలన సాగిస్తున్నామన్ని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. దొమ్మర సామాజిక వర్గీయులను దొర వంశగా సంభోదించాలని పేర్కొంటూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు ఆ సామాజిక వర్గీయులు తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బీసీల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరోవైపు బీసీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకునేలా నిర్ణయాలు తీసుకుంటున్నామన్నారు. వాల్మీకి, వడ్డే ఓబన్న, సర్దార్ గౌతు లచ్చన్న జయంతులను రాష్ట్ర పండుగలుగా నిర్వహించామన్నారు. శాశ్వత రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతిని నిర్వహించేలా ఉత్తర్వులు జారీ చేశామన్నారు. ఈ క్రమంలోనే దొమ్మరల ఆత్మగౌరవం పెంపొందించేలా ఆ సామాజిక వర్గీయులు దొర వంశగా

వివరాలు 2లో...

## మంగళగిరిలో మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

- 10 కంపెనీల ప్రతినిధులు హాజరు
- 260 మంది ఉద్యోగాలకు ఎంపిక
- ఎంపిక అయిన వారికి నియామక పత్రాలు అందజేసిన టీడీపీ నేతలు
- నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపిన యువతీయువకులు



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** మంగళగిరిలో ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాలు నిరుద్యోగులకు వరంలా మారిందని నియోజకవర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ పేర్కొన్నారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కల్పనకై మెగా జాబ్ మేళాను వీటిజేఎం ఐవిటిఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఘనంగా నిర్వహించారు. ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకు చదివిన వారు, ఇంటర్, డిప్లమా, బి ఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎంపీహెచ్‌డబ్ల్యూ నర్సింగ్, హొటల్ మేనేజ్‌మెంట్, బీఈ, బీటెక్, ఎంటెక్, బీఏ, బీఎస్సీ, బీకామ్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంఎస్సీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్హత కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారు. 10 కంపెనీల్లో ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. వాటి ఆధారంగా కంపెనీల్లో రూ.10 వేల

2లో

## బాధ్యతారాహిత్య అధికారులపై చర్యలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : కేటాయించిన విధుల్లో నిర్లక్ష్యం, ప్రజలకు అందించే సేవల్లో భాధ్యతారాహిత్యంగా ఉండే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఎన్జీఓ కాలనీ, నల్లకుంట తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుధ్య, అభివృద్ధి పనులను పరిశీలించి, విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నశానిటరీ సూపర్వైజర్ ఏ.రాజేష్, ఇన్స్పెక్టర్ టి.ప్రభుదాసు, ప్లానింగ్ కార్యదర్శి అయ్యప్ప, టిపిబిఓ విష్ణువర్ధనరావులను విధుల నుండి సస్పెండ్, అప్కాస్ కార్మికురాలు ఎం.మార్తమ్మను అప్కాస్ నుండి తొలగించాలని, రోజువారీ కార్మికురాలు వీరమ్మను విధులకు నిలిపివేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజారోగ్య

వివరాలు 2లో...

## రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర పరిహారం అందించటం అన్ని వ్యవస్థల బాధ్యత

- హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి



గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్: రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర పరిహారం అందించటం అన్ని వ్యవస్థల బాధ్యత అంటూ ఆంధ్రప్రదేశ్ "మోటారు జ్యూడీషియల్ అకాడెమీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హారి సూచించారు. శనివారం నాడు మంగళగిరిలోని ఏపీ జ్యూడీషియల్ అకాడెమీలో వాహనాల చట్టం "పై జరిగిన ఒక రోజు వర్క్ షాపులో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని పలు అంశాలు సూచించారు. "మోటార్ వాహన చట్టం " పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులు దర్యాప్తును సత్వరమే పూర్తి చేయాలన్నారు. ఇన్సూరె న్స్ కంపెనీలు ప్రమాద బాధితులకు పరిహారం

వివరాలు 2లో...

# మంగళగిరిలో మెగా జాబ్ మేళాకు విశేష స్పందన





మొదటి పేజీ తరువాయి

మొదలుకొని రూ.30 వేల వరకూ జీతం లభించే ఉద్యోగాలకు 260 మందిని ఎంపిక చేసి నియామాక ఉత్తర్వులు కూటమి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నియామక పత్రాలు పొందిన ఉద్యోగస్తులు మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముమ్మిడి సత్యనారాయణ మాట్లాడుతూ ఎంపిక అయిన యువతీ, యువకులను అభినందించారు. వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుంటే మెరుగైన అవకాశాలు పొందొచ్చని సూచించారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని నాయకులు తెలిపారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మంత్రి నారా లోకేష్ సహకారంతో మున్ముందు మరిన్ని జాబ్‌మేళాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీ కే. సంజీవరావు మాట్లాడుతూ 10 కంపెనీల ద్వారా సుమారు 260 ఉద్యోగావకాశాలు కల్పించడమైనదని, యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని మంచి భవిష్యత్తు కోసం ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సీడప్ జేడీయం రాంబాబు మాట్లాడుతూ మంగళగిరిలో మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశాల మేరకు ఈ జాబ్ మేళా నిర్వహించబడినందున యువత ముందుకు వచ్చి, తమ నైపుణ్యాలను పెంచుకుని ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిడి మెప్మా విజయలక్ష్మి మాట్లాడుతూ మంగళగిరిలో నిర్వహించిన ఈ జాబ్ మేళాలో యువతి యువకులు తమ నైపుణ్యాల ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వం ద్వారా అందించవలసిన శిక్షణ కార్యక్రమాలను ఉపయోగించుకుని తమ నైపుణ్యాలలో మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి మండల పార్టీ అధ్యక్షులు పల్లబోతుల శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కేసంనేని శ్రీ అనిత, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ తాళ్ళ అశోక్ కుమార్ యాదవ్, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వాసా పద్మ, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకటరావు, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అబ్దుల్ మజీద్, పట్టణ యువత అధ్యక్షులు వంగర హనుమాన్, కంచర్ల రంగారావు, కేసంనేని వాసుబాబు తదితరులు పాల్గొన్నారు.



## మొట్టమొదటి నగర పంచాయతీ ఛైర్మన్‌కు నివాళులు

**దాచేపల్లి, మేజర్ న్యూస్:** దాచేపల్లి నగర పంచాయతీ మొట్టమొదటి ఛైర్మన్ మునగా రమాదేవి కి నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యులు సంతాపం తెలిపారు. శనివారం నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం దాచేపల్లి వార్డు సచివాలయం 1 లో నిర్వహించిన సందర్భంగా దాచేపల్లి నగర పంచాయతీ కి మొదటి ఛైర్మన్ గా పనిచేసిన మునగా రమాదేవి మూడో వర్ధంతి సందర్భంగా కౌన్సిలర్లు, ఛైర్మన్ కొప్పుల సుబ్బమ్మ, కమీషనర్, నగర పంచాయతీ అధికారులు సభ లో మౌనం పాటించి ఆమె కు నివాళు లర్పించారు. దాచేపల్లి నగర పంచాయతీ మొదటి ఛైర్మన్ గా పనిచేసిన మునగా రమాదేవి దురదృష్టవశాత్తు పదవిలో ఉండగానే అనారోగ్యం తో మరణించడం ఎంతో భాధకరమని ఆమె పవిత్రాత్మకు శాంతి కలగాలని సభ కోరుకుంటుందని ఈ సందర్భంగా కౌన్సిల్ సభ్యులు, ఛైర్మన్ వ్యాఖ్యానించారు.

## బాధ్యతారాహిత్య అధికారులపై చర్యలు

మొదటి పేజీ తరువాయి

విభాగానికి అధిక ప్రాధ్యానత ఇస్తూ, అదనపు కార్మికులు, వాహనాలు అందించినా, అధికారులు, కొందరు కార్మికుల నిర్లక్ష్య వైఖరి కారణంగా పారిశుధ్య పనులపై ప్రజల నుండి పలు ఫిర్యాదులు అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రతి డివిజన్ కు వ్యర్థాల తరలింపు కోసం ట్రాక్టర్, ఎస్ఎస్ లకు ప్రత్యేకంగా చెట్ల కొమ్మలు, ఇతర వ్యర్థాలు తరలించడానికి ఒక ట్రాక్టర్ కేటాయించినా పారిశుధ్య పనుల్లో మెరుగుదల లేదన్నారు. ఎన్జీఓ కాలనీ, హౌసింగ్ బోర్డ్ కాలనీల్లో పలు ప్రాంతాల్లో చెత్త కుప్పలు రోజులతరబడి పేరుకు పోయాయని, రోజువారి చెత్త సేకరణ చేయడంలో, ప్రజలకు తడిపొడిగా వ్యర్థాలు విభజన చేసి ఇవ్వాలని అవగాహన కల్గించడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి, గతంలో పలుమార్లు హెచ్చరించినా పనితీరు మార్చుకోకపోవడంతో ఎస్ఎస్ రాజేష్, ఇన్స్పెక్టర్ ప్రభుదాసు, కార్మికులు మార్తమ్మ, వీరమ్మలపై చర్యలు తీసుకున్నామన్నారు. అలాగే ఆయా ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలు జరుగుతున్నా ప్రేక్షక పాత్ర వహించిన ప్లానింగ్ కార్యదర్శి అయ్యప్ప, టిపిబిఓ విష్ణువర్ధన్ రావులను సస్పెండ్ చేశామని తెలిపారు. రానున్న కాలంలో డివిజన్ల వారీగా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పర్యటనలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర పరిహారం అందించటం అన్ని వ్యవస్థల బాధ్యత

మొదటి పేజీ తరువాయి

అందించటంలో జాప్యం లేకుండా చూడాలన్నారు. గోహర్ మొహమ్మద్ వర్సెస్ యూపీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కేసు పై ఆయన వివరంగా చర్చించారు. ఏపీ జ్యుడీషియల్ అకాడమీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్.బి.ఎస్. భానుమతి మాట్లాడుతూ మోటారు వాహనాల చట్టం అమల్లో, బీమా కంపెనీల వాటాదారుల పాత్ర, దర్యాప్తు ఆధారాల సేకరణలో పోలీసుల వ్యవహరించాల్సిన తీరు, క్లెయిమ్ల పరిష్కారం, సహా పలు అంశాల్ని వివరించారు. ఏపీ ఏటీ (రిటైర్డ్) వైస్ చైర్మన్ (జ్యుడీషియల్) వై. వి. రామకృష్ణ మాట్లాడుతూ గాయాల పాలైన వారి కేసుల్లో ఆధారాల మూల్యాంకనం, మరణం సంభవించినప్పుడు సదరు పరిహారం విభజన, నగదు డిపాజిట్ కు సంబంధించిన మార్గదర్శకాల్ని వివరించారు. ఒకరోజు వర్క్ షాప్ లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## దివ్యాంగులు.. విభిన్న ప్రతిభావంతులు





**గుంటూరు, కలెక్టరేట్ మేజర్ న్యూస్:** దివ్యాంగులు... విభిన్న ప్రతిభావంతులని జిల్లా రెవిన్యూ అధికారి (డి.ఆర్.ఓ) ఎన్.ఎస్.కె.ఖాజా వలి అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా విభిన్న ప్రతిభావంతుల శాఖ గుంటూరు ఎన్.టి.ఆర్ స్టేడియంలో దివ్యాంగులకు శనివారం క్రీడా పోటీలను నిర్వహించింది. ఈ పోటీలను డి.ఆర్.ఓ జెండా ఊపి ప్రారంభించారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను దివ్యాంగులకు అమలు చేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకొని ఉన్నత విద్యా, ఉపాధి అవకాశాల్లోను, క్రీడారంగంలోను రాణించాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి, ఇన్చార్జ్ దివ్యాంగుల శాఖ సహాయ సంచాలకుల డి.దుర్గా భాయి మాట్లాడుతూ క్రీడా పోటీల్లోనూ, దివ్యాంగుల దినోత్సవం లోనూ పాల్గొనే దివ్యాంగ ఉద్యోగులకు ఆన్ డ్యూటీగా పరిగణించడం జరుగుతుందని తెలిపారు. డ్రి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి. విజయ లక్ష్మి, కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ నజీమా, విభిన్న ప్రతిభావంతుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఆత్మగౌరవం నిలబెట్టేలా కూటమి పాలన

మొదటి పేజీ తరువాయి

పేర్కొంటూ జీవో జారీచేశామన్నారు. బీసీ భవన్ల నిర్మాణానికి నిధులు వెచ్చిస్తున్నామన్నారు. అమరావతిలో అన్నికులాలకు భవనాలు నిర్మించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహా గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత బడ్జెట్ లో బీసీల అభ్యున్నతి కోసం రూ.47 వేల కోట్లుకు పైగా నిధులు కేటాయించామన్నారు. త్వరలోనే బీసీ కుల వృత్తులకు ఆర్థిక దన్ను లభించేలా ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలోనే బీసీ అభ్యర్థులకు రెండో విడత ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్ ను వచ్చే నెల 14వ తేదీ నుంచి ప్రారంభించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇలా అన్నివిధాలా బీసీల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. అంతకుముందు మంత్రి సవితతో దొమ్మర(దొర వంశ సామాజిక వర్గీయులు) మాట్లాడుతూ, దూషణలు, ఘర్షణల సమయంలో తమ కులాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం వల్ల తమ సామాజిక వర్గీయులు ఎంతగానో కుమిలిపోయేవారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదే విషయం ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబుకు, మంత్రి నారా లోకేశ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. అధికారంలోకి రాగానే, దొమ్మరకు బదులు గౌరవప్రదంగా సంభోదించేలా జీవో తీసుకొస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, దొర వంశ(దొమ్మర)గా పేర్కొంటూ కూటమి ప్రభుత్వం జీవో తీసుకురావడంపై వారు హర్షం వ్యక్తంచేశారు. అనంతరం మంత్రి సవితను కలిసిన దొర వంశ సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దొర వంశ(దొమ్మర) సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వాడీవేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మొదటి పేజీ తరువాయి

అసంపూర్తిగా ఉన్న భవనాలన్నింటిన్ని నిర్మించుకునేలా చూడాలని సూచించారు. సమావేశంలో తెనాలి పట్టణంలో జరిగే అనధికార కట్టడాలపై కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య ప్రశ్నించారు. ఇంతలో మిగిలిన సభ్యులు కూడ తమ వార్డులలో కూడ కొన్నింటిన్ని మాత్రమే అధికారులు నిర్మించుకునే విధంగా చూస్తు మిగిలిన వాటిని అడ్డుకుంటున్నారని ఇదిమి పద్ధతంటూ నిలదీశారు. టీపీవో సాంబశివరావు వ్యవహరిస్తున్న తీరు సరిగా లేదని ఆయన పద్ధతి అమర్చుకోవాలని పలువురు కౌన్సిలర్లు వాపోయారు. కౌన్సిలర్లు ఫోన్ చేసినా ఆయన స్పందించలేదన్నారు. తమ దృష్టికి వచ్చిన ఆన్నింటిని అడ్డుకోవటం జరుగుతుందని ఎసీపీ వాణి తెలిపారు. దీనికి శాంతించని సభ్యులు ఇప్పటికైనా మించి పోయింది ఏమి లేదని అన్నింటిని పూర్తి చేసేలా చూడాలని కోరారు. ఇంజనీరింగ్ అధికారుల తీరుతో పట్టణంలో అభివృద్ధి పనులు జరగడం లేదని పలువురు కౌన్సిలర్లు వాపోయారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపులో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దీంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని అసహనం వ్యక్తం చేశారు.

**సమస్యలపై ఏకరువుపెట్టిన కౌన్సిలర్‌లు..**

ఈద్గాలో ఉన్న పిచ్చి మొక్కల వల్ల ముస్లింలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాటిని తొలగించాలని కౌన్సిలర్ మొఘల్ ఆహ్మద్, కోఅప్షన్ సభ్యులు పెచ్చింగ్ సుభానిలు కోరారు. దానిని బాగు చేయించటానికి 200 మంది కార్మికులు అవసరమని అదిమున్సిపాలిటీతో చేయించటం సాధ్యపడదని ఆరోగ్యాధికారి తెలిపారు. వారంలో ఒకసారి 20 మంది కార్మికులతో ఆవరణను బాగు చేయించాలని ఆహ్మద్ సూచించారు. దానికి ఆయన సమ్మతించారు. 22 వార్డులో ప్రధాన కాల్వలపై ప్రహరి గోడ ఎప్పుడు నిర్మిస్తామని కౌన్సిలర్ దుబాయ్ బాబు, 27వ వార్డులో కల్వర్టు, కాల్వలు ఎప్పుడు నిర్మిస్తారని కౌన్సిలర్ బోయపాటి అరుణ, చెంచుపేటలోని జిల్లా వైద్యశాలకు వెళ్ళే రోడ్డును నిర్మించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్, చైర్‌పర్సన్ రాధికలు అనుమతులు ఇచ్చి సంవత్సరం దాటుతున్న ఎందుకు పనులు ప్రారంభించలేదని కౌన్సిలర్‌లు కొమరబత్తిని జయపాల్, గోగిరెడ్డి మానసారెడ్డిలు ప్రశ్నించారు. కాంట్రాక్టర్‌లు పనులు చేసేందుకు ముందుకు రావటం లేదని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. కొన్ని పనులకు టెండర్లు కూడ కాంట్రాక్టర్‌లు వేయటం లేదని చెప్పారు. ఎందుకు ఈపరిస్థితి ఏర్పడిందని కౌన్సిలర్‌లు నిలదీశారు. కాంట్రాక్టర్‌లు, కౌన్సిలర్‌లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని కౌన్సిలర్ దేసు యుగంధర్ కోరారు. పదిరోజుల్లో సమావేశం ఏర్పాటు చేస్తామని చైర్‌పర్సన్ హామి ఇచ్చారు. అజెండాలోని అయిదు అంశాలు చదివి మిగిలిన వాటిని చదవకుండా ఆమోదిస్తున్నట్లు కౌన్సిలర్‌లు చెప్పటంతో చైర్‌పర్సన్ రాధిక సమావేశాన్ని ముగించారు. సమావేశంలో ఇన్‌చార్జి కమిషనర్ పి శ్రీకాంత్, పలువురు కౌన్సిలర్‌లు, కో అప్షన్ సభ్యులు, వివిద విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న జాబు మేళ




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ ఎస్ డి సి) గవర్నమెంట్ జూనియర్ కళాశాల, పిడుగురాళ్ళ వారి అధ్వర్యంలో జాబ్ మేళను నిర్వహిస్తున్నారు. పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఈ తమ్మాజి రావు , గవర్నమెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి వి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. ఏప్రిల్ 4వ తేదీ గురువారం రోజున గవర్నమెంట్ జూనియర్ కళాశాల పిడుగురాళ్ళ నందు జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ ను గురజాల నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి, యువకులు అందరూ ఈ జాబ్ మేళాలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 10 కంపెనీలు పాల్గొంటున్నాయి. ఉదాహరణకు జియం సోలార్ సిస్టం,టాటా పవర్, ఏ.ఆర్ ఇన్ఫోకాం సొల్యూషన్,ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, యూనిటీ మోటార్ వర్క్స్-టివిఎస్ షోరూమ్, ఇఎస్ఎల్, రినివ్ ఇండియా ప్రైవేట్ లెమిటెడ్, ప్రీమియర్ ఎనర్జీస్, రేడియంట్ అప్లయెన్సెస్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, శ్రీరామ్ ఫైనాన్స్ లెమిటెడ్, ఇన్నోవ్ సోర్స్ ప్రైవేట్ లెమిటెడ్-ఎస్బిఐ కార్డ్స్ వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయిని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు రూ. 12000 %-% రూ.35,000 వేల రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టేక్, డిప్లొమా, ఫార్మసి, పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం౹౹ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు. సమయం :- ఉదయం 9:00 నుండి సాయంత్రం 4 గంటల వరకు ఇంటర్వ్యూలు జరుగును. సంప్రదించవలసిన నంబర్లు: పి. శ్రీకాంత్ -9492158153 కిరణ్ - 7842747682 ఔత్సాహిక యువతి యువకులు ముందుగా https://naipunyam.ap.gov.in/user-registration అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు. గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని గమనించగలరు.

# అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

-పాడుబడిన నేల బావిలో యువకుని మృతదేహం

-యువకుడి మృతిపై కుటుంబ సభ్యుల అనుమానం

-పోస్టుమార్టం నివేదిక వస్తేనే మృతిపై స్పష్టత





**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి -తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పెనుమాకలో ఓ యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. సేకరించిన వివరాల మేరకు.. మంగళగిరి కొత్తపేటకు చెందిన పిన్నిక శంకర్, వీర కుమారి దంపతుల కుమారుడు పిన్నిక ఆనంద్(23) హైదరాబాద్‌లో ఫొటోగ్రఫీ, డెలివరీ బాయ్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఈనెల 26వ తేదీన ఆనంద్ తన నాయనమ్మ చిట్టెమ్మ మృతి చెందడంతో హైదరాబాద్ నుంచి మంగళగిరి కొత్తపేట లోని తన నివాస గృహానికి చేరుకున్నాడు. నాయనమ్మ అంత్యక్రియలు పూర్తయిన అనంతరం మరుసటి రోజు సాయంత్రం నుంచి ఆనంద్ ఇంట్లో నుంచి ఎటో వెళ్లిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు ఈనెల 28వ తేదీ శుక్రవారం రాత్రి మంగళగిరి పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో శనివారం యర్రబాలెం - పెనుమాక పంట పొలాల మధ్య ఉన్న బీటీ రహదారిపై ఆనంద్ ద్విచక్ర వాహనం పార్కింగ్ చేసి ఉందని గుర్తించిన స్నేహితులు కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆనంద్ కోసం పరిసర ప్రాంతాల్లో గాలించగా పక్కనే ఉన్న ఓ పాడుబడిన నేల బావిలో అతడి మృతదేహం నీటిపై తేలియాడుతూ కనిపించింది. దీంతో వారు తాడేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా హుటాహుటీన సంఘటనా ప్రాంతానికి చేరుకుని బావిలోని ఆనంద్ మృత దేహాన్ని బయటకు తీయించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మంగళగిరి ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించి అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆనంద్ ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ఎవరో హత్య చేసి నేల బావిలో పడవేసి ఉంటారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆనంద్ ఆత్మహత్యకు పాల్పడ్డాడా? లేక ఎవరైనా హత్య చేశారా? అనేది పోస్టుమార్టం రిపోర్టు వస్తేనే స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు తాడేపల్లి పోలీసులు తెలిపారు.

# బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన సదస్సు




**దాచేపల్లి, మేజర్ న్యూస్:** మహిళ శిశు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ పేరిట శనివారం పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం గామాలపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ లో బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి ఐసిడిఎస్ గురజాల ప్రాజెక్టు సిడిపిఓ అపరంజి జ్యోత్స్న ముఖ్య అతిథిగా హాజరై కిషోర బాలికలకు బాల్య వివాహల వలన ఎదురయ్యే అనర్థాలను వివరించారు. చిన్న వయసులో పెళ్ళిళ్ళు చేసుకోవడం వలన అనారోగ్య సమస్యలతో పాటు ఇతర ఇబ్బందులు ఎదురవుతాయి వివరించారు. బాల్య వివాహాలను ప్రభుత్వం నిషేధించిదని ఎవరైనా బాల్య వివాహాలను ప్రోత్సాహిస్తే వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు. బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ గా చేయాలని ప్రభుత్వం సంకల్పించినందున ప్రతి ఒక్కరూ బాల్య వివాహాలను వ్యతిరేకించాలని సిడిపిఓ కోరారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలు ప్రదర్శించి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లలిత, అంగన్వాడీ సూపర్ వైజర్ వరలక్ష్మీ,ఎ ఎన్ ఎం సైదమ్మ,గామాలపాడు,ఇరికేపల్లి అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, సుధారాణి, మాధురి,పద్మ, శేషమ్మ, భాగ్యలక్ష్మి, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి,బాలికలు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనలో నిర్లక్ష్యం తగదు

## - కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** : అన్నక్యాంటీన్ల వద్ద మౌలిక వసతుల కల్పనలో జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం మిర్చి యార్డ్ దగ్గరలోని అన్న క్యాంటీన్ ని కమిషనర్ పరిశీలించి, ఆహారం తీసుకుంటున్న వారితో మాట్లాడి సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, అన్న క్యాంటీన్లలో ఆహారం తీసుకునేవారికి ఏ ఇబ్బంది లేకుండా లైటింగ్, ఫ్యాన్ల ఏర్పాటు, ఎక్కడైనా మరమత్తులు ఉంటే వెంటనే చేపట్టాలన్నారు. పరిసరాల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధ్యాన్యత ఇవ్వాలన్నారు. ఈగలు, ఇతర క్రిమి కీటాకాలు రాకుండా డిస్ ఇన్ఫెక్షన్ చర్యలను మలేరియా సిబ్బంది చేపట్టాలన్నారు. అలాగే ఆహార సరఫరా అనంతరం ప్రాంగణం శుభ్రం చేయాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు. ప్రతి రోజు ప్రభుత్వ నిర్దేశిత సమయంలో ఆహారం అందుబాటులో ఉండేలా, సమయ పట్టిక కనిపించేలా బోర్డ్ లను ఏర్పాటు చేయాలన్నారు.

# ఆదివారం విద్యుత్ రెవెన్యూ కేంద్రాలు పనిచేస్తాయి

**తెనాలి, మేజర్ న్యూస్ :** డివిజన్ లోని అన్ని విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు ఆదివారం పని చేస్తాయని అ శాఖ డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ తెలిపారు. వినియోగదారులు తమ బిల్లులను రెవెన్యూ కార్యాలయాల్లో చెల్లించ వచ్చునని చెప్పారు. మొబైల్ యాప్ ద్వారాను బిల్లులు చెల్లించే అవకాశం ఉందన్నారు. వినియోగదారులు సకాలంలో బిల్లులు చెల్లించి సహకరించాలని ఆయన కోరారు.




# చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

## - నగర కమీషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** నగరపాలక సంస్థ పరిధిలోని నల్లపాడు తెలగమాంబ చెరువు అభివృద్ధి పనుల ప్రక్రియను వేగవంతం చేయాలని, జిఎంసి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా చెరువుని పరిశీలించి, సోమవారానికి నివేదిక ఇవ్వాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో జిఎంసి, ఇరిగేషన్ అధికారులతో అత్యవసర సంయుక్త సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ, తెలగమాంబ చెరువు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, అందులో భాగంగా ప్రస్తుతం చెరువులో ఉన్న నీటి పరిమాణం, వాటిని చుట్టుపక్కల వారికి, పొలాలకు ఇబ్బంది లేకుండా బెయిల్ అవుట్ చేయడం, పిచ్చి మొక్కల తొలగింపు అనంతరం పూడికతీతలపై జిఎంసి, ఇరిగేషన్ అధికారులు శని, ఆదివారాలు పరిశీలించి, సోమవారానికి సమగ్ర నివేదిక ఇవ్వాలన్నారు. నివేదిక మేరకు తదుపరి అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిఎంసి సిటి ప్లానర్ రాంబాబు, ఎస్ఈ (ఇంచార్జి), ఇరిగేషన్ ఎస్ఈ వెంకటరత్నం, ఈఈ రమేష్ పాల్గొన్నారు.

# డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

## - న్యాయమూర్తి టి.ప్రవళిక



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ల వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ )కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ పర్సన్ కం సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ టి ప్రవళిక నేడు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పిడుగురాళ్ల కోర్టు పరిధిలోనే కక్ష దారులు ఈ జాతీయాలోక్ అదాలతో నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రీ లిటిగేషన్ కేసులు (ముందస్తు వాయిద్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. తద్వారా కక్షి దారులకు సమయము, ధనము ఆదా అవుతుందని తెలియజేశారు. డిసెంబర్ 13న రెండవ శనివారంన పిడుగురాళ్ల సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ జరుగును కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవలసిందిగా కోరడమైనది. సమీక్ష సమావేశం: నవంబర్ 29న బుధవారం స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు, పిడుగురాళ్ల నందు డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ కు సంబంధించి పిడుగురాళ్ల బ్యాంకు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో చైర్పర్సన్ కం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవళిక మాట్లాడుతూ సమావేశంలో పాల్గొన్న బ్యాంకు అధికారులకు ఎక్కువ సంఖ్యలో కేసులు పరిష్కరించుటకు కృషి చేయవలసినదిగా కోరినారు.

# రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదు

– కె.ఎస్. లక్ష్మణరావు, శాసనమండలి మాజీ సభ్యులు



**గుంటూరు జిల్లా పరిషత్, మేజర్ న్యూస్ :** ఫెడరిలిజాన్ని కాపాడటడంటే రాష్ట్రాలకు ఉన్న హక్కులను కాపాడటమేనని, ఫెడరిలిజం కొనసాగినంత కాలమే దేశం సురక్షంగా ఉంటుందని, రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని మార్చే హక్కు ఎవరికీ లేదని శాసనమండలి మాజీ సభ్యులు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కె.ఎస్. లక్ష్మణరావు తెలిపారు. ఈనెల 28న బ్రాడీపేటలోని బాలానంద కేంద్రం హాలులో రాజ్యాంగ చర్చా వేదిక ఆధ్వర్యంలో గవర్నర్ పాత్ర – భారత రాజ్యాంగం – సుప్రీంకోర్టు తీర్పు అనే అంశంపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు అధ్యక్షత వహించారు. కె.ఎస్. లక్ష్మణరావు ప్రసంగిస్తూ పార్లమెంటరీ విధానంలో ప్రధానమంత్రి నాయకత్వాన ఉండే మంత్రి మండలికి మాత్రమే అధికారాలు కలిగి ఉంటాయని, రాష్ట్రపతి, గవర్నర్లు నామ మాత్రపు అధికారాలు కలిగి ఉంటారని తెలిపారు. 35 ఏళ్లు నిండిన భారతీయ పౌరులను గవర్నర్ గా నియమించవచ్చని 155 వ నిబంధనలో పొందుపరిచారన్నారు. హైకోర్టు న్యాయవాది డా. ఎం.వి. రాజారాం ప్రసంగిస్తూ ఆర్టికల్ 201 రాష్ట్రపతి, గవర్నర్లకు గల విచక్షణాధికారాలను తెలియజేస్తుందని, ప్రభుత్వాలు ప్రతిపాదించిన బిల్లులను నిలుపు చేయడం లేదా తిరిగి వెనక్కి పంపడం చేయవచ్చని పేర్కొన్నారు. జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ మంచి పాలకుల చేతిలోనే రాజ్యాంగం చక్కగా అమలవుతుందని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారని తెలిపారు. నేడు దేశంలో 21 రాష్ట్రాల్లో రాజకీయ నేతలే గవర్నర్లగా కొనసాగుతున్నారని, గవర్నర్ అనే వ్యక్తి అధికార పార్టీ లక్ష్యాలను, ఆశయాలను నెరవేర్చేలా ఉండకూడదన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధనుల హరి ప్రసంగిస్తూ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలనే సంకల్పంతోనే ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక అధ్యక్షులు నడింపల్లి గురుదత్తు మాట్లాడుతూ రాజ్యాంగంలోని లోటుపాట్లను చర్చించి సరి చేసుకునే దిశగా రాజ్యాంగ చర్చా వేదిక చేపడుతున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వామ్యమవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ చర్చా వేదిక సంయుక్త కార్యదర్శి డాఎం టి. సేవకుమార్, జనచైతన్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి. ధనుంజయ రెడ్డి, ఆవాజ్ నేత చిస్టీ, ఎల్.ఎస్ భారవి, వల్లూరి సదాశివరావు, ప్రొఫెసర్ వేణుగోపాల్, టి.వి. సాయిరాం తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# తడి, పొడి చెత్త వేరు చేయాలి

– డీపీవో సాయి కుమార్



**తెనాలి, మేజర్ న్యూస్ :** ప్రజలు తడి, పొడి చెత్త వేరు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ కోరారు. తెనాలి మండలం అంగలకుదురు గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలపై ప్రజలకు శనివారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీవో సాయి కుమార్, రిసోర్స్ పర్సన్ అనసూయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి.పి.ఓ మాట్లాడుతూ తడి, పొడి చెత్త వేరు చేసి గ్రీన్ అంబాసిడర్లకు అందజేయాలన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉన్నప్పుడే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని, ఆరోగ్యానికి బాటలు పడతాయని చెప్పారు. అంగలకుదురులో 15 రోజులలో పరిశుభ్రమైన వాతావరణం నెలకొనాలని, పచ్చదనం వెల్లివిరియాలని ఇందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. గ్రామంలో రోడ్డు ప్రక్కల చెత్త ను పరిశీలించారు. చెత్త రోడ్డు పైన, రోడ్ కు ఇరువైపుల వేయకుండా ప్రజలను నిరంతరం చైతన్య పరచాలని ఆదేశించారు. స్వర్ణ ఆంధ్రా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతూ ప్రతి గ్రామం ఆహ్లాదవాతావరణానికి నిలయం కావాలని ఆశిస్తుందని అన్నారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో వర్మీ కంపోస్టు తయారీకి, నాడెప్ గుంతలు నింపడానికి సూచనలు ఇచ్చారు. పొడి చెత్తను గురువారం విక్రయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. కార్యక్రమంలో క్లాప్ మిత్రలు, సి.ఆర్.పిలు, గ్రీన్ అంబాసిడర్ లు, ప్రజలు పాల్గొన్నారు.

# బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకోండి

– కమిషనర్ పులి శ్రీనివాసులు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** నగరపాలక సంస్థ నుండి నిర్దేశిత అనుమతి లేకుండా, అనుమతి పొందిన ప్లానుకు భిన్నంగా ఈ ఏడాది ఆగస్ట్ 31వ తేదీలోపు నిర్మించిన భవనాలను బిపిఎస్ ద్వారా క్రమబద్ధీకరించుకొనే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం.225 జారీ చేసిందని, నగర ప్రజలకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ, నిర్దేశిత అనుమతి లేని, అనుమతి తీసుకున్న ప్లానుకు భిన్నంగా నిర్మించిన భవన నిర్మాణాలు క్రమబద్ధీకరించుకొనుటకు బిపిఎస్ స్కీం ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. బిపిఎస్ కి ఉత్తర్వులు జారీ చేసిన నాటి నుండి 120 రోజులు మాత్రమే ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరణ ఉంటుందన్నారు. డిశంబర్ 1, 1997కి ముందు నిర్మాణం చేసిన భవనాలకు పీనల్ చార్జీల్లో 25 శాతం రాయితీ, 60 చదరపు గజాల్లో జి ప్లస్ ఒన్ నివాస భవనాలకు మినహాయింపుని ప్రభుత్వం కల్పించిందన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ లైసెన్స్ పొందిన ఇంజినీర్ల ద్వారా తమ భవనం ప్లాన్, దస్తావేజులు, పన్ను రశీదు, ఈసి, మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికెట్, గతంలో ఉన్న భవన ప్లాన్, ప్రస్తుత భవనం ఫోటోలు 2, కొన్ని అండర్ టేకింగ్ లెటర్స్, రూ.10 వేల చలానా చెల్లించి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. అలాగే అనుమతి లేని లే అవుట్ లో నిర్మాణం చేసిన భవనాలు కూడా ఎల్ఆర్ఎస్ పీనల్ చార్జీలు చెల్లించి, ఎల్ఆర్ఎస్ నిబంధనలకు లోబడి క్రమబద్ధీకరించుకోవచ్చని తెలిపారు. నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పటికే ప్లాన్ లేకుండా అనధికారికంగా చేసున్ననిర్మాణాల జాబితా సచివాలయాల వారీగా తీసుకున్నామని, వాటిని రోజువారీ ప్రణాళిక మేరకు తొలగిస్తున్నామన్నారు.

# రూ.13.87లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత



**మంగళగిరి, మేజర్ న్యూస్:** మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని పలువురు బాధితులకు శనివారం రూ. 13.87లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. యర్రబాలెం కు చెందిన పసుపులేటి వెంకట శివరావు మంత్రి లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఏడు లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ ) మంజూరైంది. బాధితుల కుటుంబ సభ్యులకు నియోజకవర్గ టీడీపీ కార్యాలయం డాక్టర్ ఎంఎస్ఎస్ భవన్ లో చెక్కును అందజేశారు. ఎల్ ఓ సి చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు బాధితుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు తదితరులు పాల్గొన్నారు. ఉండవల్లి గ్రామానికి చెందిన రావుల సురేందర్ రెడ్డి కి మంజూరైన రూ. 1.27లక్షల విలువైన చెక్కును, ఈపూరి ప్రమీల కి రూ.60వేలు, పాలకాయల కామేశ్వరమ్మ కు రూ. 2లక్షలు, అన్నపూర్ణ సూర్యచంద్రరావు కు రూ.1.50 లక్షలు, సింగంశెట్టి వెంకట శివమ్మకు రూ.1.50లక్షలను అందజేశారు. చెక్కులు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్‌కు బాధితుల కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ,ఉండవల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర, గాదె బసి రెడ్డి,గాదె శ్రీను, కూనపురెడ్డి రమేష్,సనక బుజ్జి, బొబ్బ రవితేజ, జాలాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వైద్యవిద్యలో మంగళగిరి విద్యార్థి ప్రతిభ

–రాష్ట్రంలో టాప్ వన్‌గా నిలిచిన వైద్యుడు



**మంగళగిరి, మేజర్ న్యూస్:** డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం ఇటీవల విడుదల చేసిన పోస్టుగ్రాడ్యుయేషన్ ఫలితాల్లో మంగళగిరి నగరంలోని సాయి నగర్‌కు చెందిన పాపన జితేంద్ర రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచారు. పాపన శివరామ్ ప్రసాద్, ధనలక్ష్మీ ల రెండవ సంతానమైన జితేంద్ర ఆర్థోపెడిక్ విభాగంలో 800 మార్కులకు గానూ 568 మార్కులు సాధించి రాష్ట్రంలో నెంబర్ వన్‌గా నిలిచారు. జితేంద్ర ఏలూరు జిల్లా ఆశ్రమ వైద్య కళాశాలలో వైద్యవిద్యను అభ్యసిస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ చేబ్రోలు శ్రీనివాసరావు, ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్. ఆర్.ఎం. మల్లిఖార్జున రెడ్డి విద్యార్థి జితేంద్ర ను అభినందించారు. తండ్రి బంగారపు పని చేసుకుంటూ తన కుమారుడిని చదివించారు. ఈ సందర్భంగా పీజీలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవడం తమకు గర్వకారణంగా ఉందని తండ్రి శివరామ్ ప్రసాద్ తెలిపారు.

# ప్రభుత్వం అన్నదాతల గోడు పట్టించుకోవడం లేదు

**తెనాలి, మేజర్ న్యూస్ :** గత ఏడాది మీద ఈ ఏడాది దాన్యం దిగుబడి తో పాటు ధర కూడా తగ్గటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నా ప్రభుత్వం వారి గోడును ఆలకించకపోవడం అన్యాయం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి అన్నారు. శనివారం ఆయన గోలిడొంక, నేలపాడు పొలాల్లో రైతులు కలిసి ధాన్యం విక్రయంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవరపు నాగమల్లేశ్వరరావు దొడ్డపునేని సురేష్ పాలేటి వాసు మాట్లాడితూ ఈ సంవత్సరం ఐదు నుండి పది బస్తాలు దిగుబడి తగ్గిందని తెలిపారు. బస్తాకు రూ. 200 నుంచి రూ. 300 తగ్గిందని పేర్కొన్నారు. 2024 లో 40 45 బస్తాలు దిగుబడి వచ్చిందని రూ. 1700, రూ. 1800 ఉందని తెలిపారు. ప్రభుత్వానికి అమ్ముకోవాలంటే సవాలక్ష సమస్యలు తో అవస్థలు పడే కంటే ధాన్యం వ్యాపారులకి అమ్ముకోవటం సులభంగా ఉంటుందని తెలిపారు. వాతావరణం పరిస్థితులు బట్టి వ్యాపారులు రూ. 1300 మించి ఇవ్వడం లేదని తెలిపారు. మిల్లర్లు క్వింటాకు రెండు కేజీల నుంచి 10 కేజీలు తరుగు చేస్తున్నారని వారు ఆపోతున్నారు. హార్వెస్ట్ మిషన్ పడిపోకుండా ఉన్న పైరు గంటలో హార్వెస్టింగ్ అవుతుంటే పడిపోయిన పైరు మూడు నాలుగు గంటలు పడుతుందని రూ. 12 వేలు మిషన్ కింద ఖర్చవుతుంది అని ఈ లెక్కన ఎకరానికి రూ. 20 వేలు నష్టం వాటిల్లుతుందని ఆవేదన చెందారు. శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో 17 శాతం తేమ శాతం మిషన్లు మిల్లర్ల వద్దకు వెళ్లేసరికి 21 శాతం చూపించటం ఆశ్చర్యంగా ఉందని తెలిపారు. అధికారులు తేమశాతం మిషన్లు ను సరిచేయాలని రైస్ మిల్లర్ల ఆగడాలు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాతావరణ శాఖ తుఫాన్ హెచ్చరికలు చేస్తున్నారని ప్రభుత్వం రైతులకు కనీసం తార్ పాలిన్ పట్టాలు అందజేయకపోవటం శోచనీయం అన్నారు.




# డిసెంబర్ 1న వరల్డ్ ఎయిడ్స్ డే ఎయిడ్స్ పై అవగాహన




**పిడుగురాళ్ల మేజర్ న్యూస్ :** పిడుగురాళ్ల పిహెచ్ సీ ప్రాంగణంలో ఎయిడ్స్ నివారణ అవగాహన కొరకు ఆంధ్ర ప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ సూచనల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ పర్యవేక్షణలో పిడుగురాళ్ల పిహెచ్ సీ కౌన్సిలర్ నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రభావతి ఈ కార్యక్రమంలో డిసెంబర్ 1న వరల్డ్ ఎయిడ్స్ డే పురస్కరించుకొని హెచ్ఐవి ఎయిడ్స్ నివారణ అవగాహనపై విలువైన సూచనలు అందిస్తూ.. ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎయిడ్స్ బాధితులు అవగాహన పెంచుకొని ప్రభుత్వం కల్పిస్తున్న సేవలను వినియోగించుకొని జీవిత కాలాన్ని పెంపొందించుకోవచ్చు అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీటీసీ కౌన్సిలర్ నాగరాజు ఈ సందర్భంగా ప్రసంగిస్తూ.. ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత వైద్య మండలి ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ బాధితులకు ఉచితంగా మందుల ప్రభుత్వం వైద్యశాలల్లో అందిస్తున్నారని బాధితులు ఆ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఎయిడ్స్ అనేది తీవ్రమైన వ్యాధి కాదని, రోగనిర్ధారణ జరిగిన తర్వాత సరైన విధానంలో చికిత్స చేయించుకొని మెరుగైన ఆహార అలవాటులను పెంపొందించుకున్నట్లయితే జీవన కాలం మెరుగవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీడ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ. ప్రాజెక్టు మేనేజర్ కోమలి, రీడ్స్ ఎన్జీవో సిబ్బంది, లింక్ వర్కర్ స్కీం కోఆర్డినేటర్ విశ్వేశ్వరరావు, పిడుగురాళ్ల ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు, కమ్యూనిటీ ప్రతినిధులు, స్వచ్ఛంద కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని ర్యాలీ నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డిసెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్



**గురజాల మేజర్ న్యూస్ :** జిల్లా న్యాయ సేవా సంస్థ వారి ఆదేశాల మేరకు గురజాల మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 10వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి జి ప్రియదర్శిని అధ్యక్షతన రాజీపడదగిన పెండింగ్ క్రిమినల్ కేసుల పరిష్కారం కొరకు పోలీస్ అధికారులతో డిసెంబర్ 13న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజీ పడదగిన క్రిమినల్ కేసుల పరిష్కారానికి తగిన సహాయ సహకారాలు అందించవలసినదిగా పోలీసు వారిని కోరారు. సీనియర్ సివిల్ జడ్జి శ్రీ వై శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీ కె వి సత్యనారాయణ, డీఎస్పీ జగదీష్ గురజాల దాచేపల్లి సిఐలు గురజాల ఎక్సైజ్ సీఐ రెంటచింతల కారంపూడి గురజాల ఎస్ఐలు మరియు కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు అనంతరం ఆర్డిఓ గారితో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ల్యాండ్ ఎక్విజేషన్ కేసుల పరిష్కారానికి తగు చర్యలు తీర్చుకోవలసినదిగా కోరారు.

# కెనరా బ్యాంక్ కొత్త శాఖ నిడమర్రు గ్రామంలో ప్రారంభం




**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నిడమర్రు గ్రామప్రజలకు మెరుగైన బ్యాంకింగ్ సేవలు అందించడానికి దగ్గరలో బ్యాంక్ ఓపెన్ చేయడం జరిగింది. నిడమర్రు ప్రజలు మన కెనరా బ్యాంక్ లో జీరో బాలన్స్ అకౌంట్ ఓపెన్ చేసుకోవచ్చు. హౌసింగ్ లోన్, వెహికల్ లోను అన్ని బ్యాంకులతో పోల్చుకుంటే మన కెనరా బ్యాంకులో అతి తక్కువ వడ్డీ రేటుకే లభిస్తుంది. కావున ప్రజలందరూ కెనరా బ్యాంక్ సేవలను వినియోగించ వలసిందిగా బ్యాంకు మేనేజర్ కే ప్రశాంత్ తెలిపారు. రాజధాని కి దగ్గరలో మంగళగిరి మండలం లో కెనరా బ్యాంకు ఓపెన్ చేసినందుకు రాజధాని రైతులు ప్రజలు సంతోషంగాఉంది అన్నారు. నిడమర్రు గ్రామంలో ఉన్న ప్రజలు ప్రతి ఒక్కరూ కెనరా బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేసి బ్యాంక్ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుచున్నాము అని జనరల్ మేనేజర్ విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమానికి గుంటూరు కెనరా బ్యాంకు ఏజిఎండీ రాజకుమార్. పలువురు డిఎం లు బ్యాంక్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఘనంగా బాలోత్సవం వేడుకలు

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు







**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఎస్ఎస్ఎన్ కళాశాలలో శనివారం జిల్లా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి అంతరపాఠ శాల బాలోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనసభ్యుడు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మరియు సినీ నటుడు నరేష్ పాల్గొన్నా రు. ఈ సందర్భంగా డాక్టర్ చదరవాడ మాట్లా డుతూ విద్యార్థుల సాంస్కృతిక పోటీల ద్వారా వారి దాగి ఉన్న ప్రతిభలు వెలుగులోకి వస్తాయ ని తెలిపారు. ఎస్ఎస్ఎన్ కళాశాలలో జరిగి న మూడవ సంవత్స రం బాలోత్సవం – జిల్లాస్థా యి అంతరపాఠశాల సాంస్కృతిక పోటీలు జరిగాయి. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రకమైన బాలోత్సవ కార్యక్రమాలు విద్యార్థులలో ఉన్న సాంస్కృతిక, కళాత్మక ప్రతిభలను గుర్తించి వాటిని ప్రోత్సహించ డానికి ముఖ్యమైన అవకాశాలను కల్పిస్తాయని అన్నారు. పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు వ్యాసరచన వంటి విభిన్న పోటీలలో పాల్గొన్నారని, వీటి ద్వారా వారి సృజనాత్మకత, నైపుణ్యాలు వెలుగులోకి వస్తున్నాయని వివరించా రు. విద్యార్థులు తమ తమ సామర్థ్యాన్ని పూర్తిగా ప్రదర్శించుకోవాలని పోటీలలో విజయం సాధించిన వారిని మాత్రమే కాక, పాల్గొన్న ప్రతి విద్యార్థిని కూడా ప్రోత్సహిం చాలని అన్నారు. సినీ నటుడు నరేష్ మాట్లా డుతూ బాలోత్సవం ద్వారా విద్యార్థు లలో ఉన్న బహుముఖ ప్రతిభలు దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందే అవకాశం ఏర్పడు తుందని ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల అభివృద్ధికి వారి వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో దోహదపడ తాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు సత్కారాలు అందజే యబడ్డాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యా పకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల గ్రామాల్లో పర్యటించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం






**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని పేరుగలపూడి, చిన్న పాలెం, పెదపాలెం ,రేవేంద్రపాడు గ్రామాల్లో ఆరబోసిన వరి ధాన్యమును ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధి బృందం సందర్శించారు .రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని ,రైతులతో మాట్లాడారు. ఆగస్టులో కురిసిన వర్షాల వలన నష్టపోయామని, దిగుబడి 30 బస్తాల్లోపే వస్తుందని దీనివల్ల రైతుకు మిగిలేది ఏం లేదని రైతులు తెలిపినట్లు తెలిపారు. తుఫాను ప్రభావం వల్ల ధాన్యమును నిలువ చేసుకోవడానికి గోడౌన్లు లేక కల్లాల్లోనే 75 కిలోలు బస్తాల్ని 1250 1300 రూపాయలు లోపే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, తక్కువ ధరలకే ప్రైవేటు వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నామని రైతులు తెలిపారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలరాజు మాట్లాడుతూ పంట దిగుబడి తగ్గడం వలన రైతులు విపరీతంగా నష్టపోతున్నారని ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్.యోగేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వర రావు, ఎస్.పాములు, సిహెచ్.రాంబాబు, ఎం.వెంకటరావు, ఎన్.గణేష్, ఎన్.యాకోబు, ఎస్.వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## వాగ్దేవి డిగ్రీ కాలేజీ లో 46వ ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంఘ ప్రీ అన్యువల్ కాన్ఫరెన్స్ సదస్సు







**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక నరసరావుపేట మండలం లోని రావిపాడు రోడ్డు లో గల వాగ్దేవి డిగ్రీ కాలేజీ నందు ఆర్థిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి సమ్మిళిత మరియు సుస్థిర ఆర్థిక అభివృద్ధి అంశం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ప్రధాన వర్తగా భారత ఆర్థిక సంస్థ హైదరాబాద్ సంచాలకులు ఆచార్య టి.ఎల్ యన్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి ఆవశ్యకత భారత శ్రామిక శక్తుల నైపుణ్య స్థాయి సుస్థిర మరి యు సమ్మిళిత ఆర్థిక వృద్ధి సాధనకు మరియు వికసిత్ భారత్ 2047 కు అవసరమని వివరిస్తూ వాటికి సంబంధించిన వివిద అంశాలను వివరిం చారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యు లు కొండపల్లి పరమేశ్వరరావు గారు పల్నాడు జిల్లా లోని స్థానిక వనరులను సద్వినియోగపరు చుకొని యువత నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆర్థిక సంఘ కార్యదర్శి ఆచార్య యం. కోటేశ్వ రావు మాట్లాడుతూ ఆర్థిక సంఘం యొక్క లక్ష్యాలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వం యువత మరియు శ్రామిక నైపుణ్యాభివృద్ధికి అమలుపరుస్తున్నా వివిధ పథకాలు, పనితీరు, పథకాల ప్రయోజనాలు వివరిం చారు. మరియు స్థూల ఆర్థిక అభివృద్ధి, జీఎస్టీ 2.0 ద్వారా సగటు వినియోగ ప్రవృత్తిలో పెరుగుదల జరిగి డెమోగ్రాఫిక్ డివిడెంట్ సద్వినియోగపడి వికసిత్ భారత్ 2047 కు దోహదపడుతుందని ఈ కళాశాల అధ్యాపకులు బి.మస్తాన్ రావు తెలిపారు. ఈ సదస్సుకు కళాశాల చైర్మన్ గారైన కాట్ల రామకో టేశ్వరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల్ శ్రీనివా సరావు, కళాశాల ప్రిన్సిపల్ మరియు లోకల్ ఆర్గనై జర్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్, కళాశాల డైరెక్టర్లు ఓగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వర రావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణా రావు, ఇస్కెపల్లి కృష్ణ కిషోర్ మరియు డాక్టర్ కరిముల్లా వివిధ కళాశాలల అధ్యాపకులు, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిశోధకులు, విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జడ్ పి హెచ్ స్కూలు లో పచ్చదనం, పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం



**పిడుగురాళ్ల మేజర్ న్యూస్:** నవంబర్ 29 : పిడుగురాళ్ల మన్నెం పుల్లారెడ్డి జిల్లా పరిషత్ హై స్కూల్ నందు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ వెల్ఫేర్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో పచ్చదనం పరిశుభ్రత పై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద కార్పొరేషన్ పల్నాడు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శివ పార్వతి పాల్గొని విద్యార్థులకు తమ సందేశాన్ని అందిస్తూ.. పచ్చదనం – పరిశుభ్రత రెండు ఆరోగ్యకరమైన, అందమైన పర్యావరణానికి చాలా అవసరం. మొక్కలు నాటడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహించటం ద్వారా పచ్చదనం, పరిశుభ్రతను పెంపొందించవచ్చు అన్నారు. ఇది అంటు వ్యాధులు జ్వరాలు వంటి అనారోగ్యాలను నివారించటం తో పాటు గాలి నాణ్యతను మెరుగుపరుస్తుందన్నారు. పచ్చదనం యొక్క ప్రాముఖ్యత మొక్కలు పర్యావరణాన్ని సమతుల్యాన్ని కాపాడతాయి అన్నారు. ఇవి గాలిని శుద్ధిచేసి చెప్తున్నారు ఆక్సిజన్ను అందిస్తాయి. పచ్చని ప్రదేశాలు ఒత్తిడిని తగ్గిస్తాయి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత అనేక వ్యాధుల నివారణకు కీలకమన్నారు. వ్యర్థాలను సరిగ్గా పారేయడం ద్వారా దోమలు, ఈగలు వంటివి పెరగకుండా నివారించవచ్చు, తద్వారా అంటూ వ్యాధులు ప్రబలకుండా చూడవచ్చు, పరిశుభ్రమైన వాతావరణం మన చుట్టూ ఉన్న ప్రదేశాలను అందంగా, ఆహ్లాదకరంగా ఉంచుతుంది. ఆచరణలో పెట్టడానికి మార్గాలు మొక్కలు నాటటమే అన్నారు. మీ ఇంటి చుట్టూ, వీధులలో, ఖాళీ స్థలాలలో మొక్కలు నాటండి. చెత్తను చెత్త బుట్టలో వేయటం, పునర్వినియోగం చేయగల, చేయలేని వ్యర్థాలను వేరు చేయటం వంటివి చేయండి. క్రమం తప్పకుండా స్నానం చేయటం, చేతులు కడుక్కోవడం పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవటం వంటి వ్యక్తిగత అలవాట్లను అలవర్చుకోండి అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ మాట్లాడుతూ..పరిశుభ్రత పట్ల విద్యార్థిని, విద్యార్థులలో అవగాహన పెంపొందించే కార్యక్రమాలు ప్రత్యేక శ్రద్ధతో నిర్వహిస్తామన్నారు. ప్రతి ఇల్లు,బడి, ఊరు,వాడ పరిశుభ్రంగా ఉంచుకోవాలనే అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పచ్చదనం – పరిశుభ్రత కార్యక్రమంలో స పాల్గొనడంతో పాటు తాము స్వచ్ఛందంగా మరో వంద మందికి ఈ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తామని విద్యార్థిని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛ్ ఆంధ్ర కార్పొరేషన్ అండ్ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ నిర్వహిస్తున్న కాపీ రైటింగ్ కాంపిటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శంకర్ నారాయణ, పిటి మాస్టర్ ఏ ఇమ్మానియేల్, పీ డి కె డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి పనులకు నిధులు మంజూరు చేయండి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



**నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపాలిటీలో బీపీఎస్ ఎల్ఆర్ ఎస్ పథకం కింద అనేక కీలక అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ ను కోరారు. శనివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందించారు. నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల తాగునీటి సరఫరా విస్తరణతో పాటు ఇతర ప్రజా సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన కొత్త పనులను ప్రతిపాదించారు. ఈ పనుల జాబితా అంచనాలతో కలిసి మున్సి పల్ అధికారులు సిద్ధం చేసిన ప్రతిపాదనలను అందజేశారు. అభివృద్ధి పనులు చేయని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుప రచడానికి. బీపీఎస్ఎల్ఆర్ఎస్ పథకం కింద ప్రతిపాదించిన కొత్త అభివృద్ధి పనులకు వెంటనే పరిపాలనాత్మక అనుమతి (అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్) జారీ చేయాలని మరియు అవసర మైన నిధులను విడుదల చేయాలని మంత్రిని కోరారు. పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి సాధ్య మవుతుందని మరియు పట్టణం రూపురేఖలు మారేలా అవకాశం ఉందని ఎమ్మెల్యే వ్యక్తం చేశారు. స్పందించిన మంత్రి నారాయణ తప్పకుండా నరసరావుపేట మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

## చిలువూరు నుండి కంఠంరాజు కొండూరు వెళ్లే రోడ్డుకు భూమి పూజ



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:**చిలువూరు నుండి కంఠమరాజు కొండూరు గ్రామంనకు వెళ్లే మధ్యలో ముస్లిం కాలనీలో రెండు రోడ్ల నిర్మాణానికి శనివారం భూమి పూజ నిర్మించారు. ఐదు లక్షల రూపాయల నిధులతో నిర్మించిన రెండు రోడ్లకు ఎంపీపీ షేక్ జబీన్, ఎంపీటీసీ మరియ రోజమ్మ గ్రామ సర్పంచి చిలువూరు మాణిక్యం పాల్గొని భూమి పూజ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఈవో మొగిలి శరత్, తోటకూర సీతారామయ్య ,తదితరులు పాల్గొన్నారు..

## సిసి రోడ్ల కు భూమి పూజ చేస్తున్న నాయకులు.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామం మధ్యగల ముస్లిం కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు .కాలనీలో రోడ్డు నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ నాయకులు గ్రామ సర్పంచ్ ,ఈవో ,తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ వద్ద ప్రయాణికుల భద్రతను పెంచడం ప్రధాన లక్ష్యం.. ఎస్సై వేణుగోపాల్




**ఈపూరు మేజర్ న్యూస్:**పల్నాడు జిల్లా ఈపూరు బస్ స్టాప్ సెంటర్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన ఎస్ఐ వేణుగోపాల్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడం, అక్రమ కార్యకలాపాలను నివారించడం మరియు ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఆధారాలు సేకరించడం వంటివి జరుగుతుందని ఈ ఏర్పాటు చేశామని అంతేకాక

## మెగా జాబ్ మేళాకు తరలి వెళ్లిన నిరుద్యోగులు

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**మంగళగిరి పట్టణంలో శనివారం మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకి దుగ్గిరాల మండలం నుండి నిరుద్యోగులు తరలి వెళ్లారు. వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాల కొరకు మెగా జాబ్ మేళా ను నిర్వహించగా మండల గ్రామాల నుండి పదో తరగతి పై నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్. విద్యా ర్హత వరకు చదువుకున్న నిరుద్యోగ యువతీ యువకులు మెగా జాబ్ మేళాకు తరలి వెళ్లారు. ఎంపికైన ఉద్యోగస్తులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దుగ్గిరాల మండల పార్టీ అధ్యక్షురాలు కే సంనేని. శ్రీ అనిత ,రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ టి .అశోక్ కుమార్ , కే.వాసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ వ్రత మహొత్సవ కార్యక్రమం ను జయప్రదం చేయాలి

**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**దుగ్గిరాల గ్రామ శివారు నందు గల 42 అడుగుల శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం లో మార్గశిర శుద్ధ త్రయోదశి డిసెంబర్ 3న బుధవారం జరుగు సామూహిక హనుమత్ వ్రతమును జయప్రదం చేయాలని అభయాంజనేయ స్వామి భక్త బృందం తెలిపారు.

## రైతు సేవ కేంద్రాల ద్వారానే వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**దుగ్గిరాల మండల పరిధిలోని గ్రామాల్లో రైతన్నలు పండించిన వరి ధాన్యమును రైతు సేవ కేంద్రాల్లోనే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు .రైతు సేవ కేంద్రాల్లో తేమశాతం ఎక్కువగా ఉందని ,మట్టిగడ్డలు ఉన్నాయని ,ధాన్యాన్ని ఆరబోసి తీసుకురావాలని అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని ,ఇబ్బందులు లేకుండా సకాలంలో రైతు సేవా కేంద్రాల్లోని కొనుగోలు చేసేటట్లుగా అధికారులు చర్యలు తీసుకోవాలని రైతాంగం కోరుతున్నారు .ధాన్యాన్ని మద్దతు ధరకే కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు..

## బాధితుల కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :**మండల గ్రామాల్లోని బాధితుల కుటుంబాలకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు ఆర్ .సురేంద్రకు లక్ష 27 వేలు , ఏ . సూర్యచంద్రరావుకు లక్ష 50 వేల రూపాయల చెక్కులను మండల పార్టీ నాయకులు అందజేశారు.

## రైతే రాజుగా చూడాలన్నదే ఎన్డీయే ప్రభుత్వం లక్ష్యం




**వినుకొండలమేటర్న్యూస్:** రైతు ఆదాయం రెట్టింపు, ప్రతి ఎకరాకు నీరిచ్చి చూపిస్తాం వైకాపా ఐదేళ్ల హయాంలో రైతులకు అన్నివిధాల దగా తలార్లపల్లిలో రైతన్న... మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన డాక్టర్ చదలవాడ ఆదిత్య

### 623 మంది లబ్ధిదారులకు రూ.6.13 కోట్ల నిధులు పంపిణీ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేట నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సి యం ఆర్ యఫ్) కింద శనివారం లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. పట్టణం లోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తనయుడు డాక్టర్ చదలవాడ ఆదిత్య లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. నియోజక వర్గంలో 16 మంది లబ్ధిదారులకు మొత్తం 9,84,940 రూపాయల విలువైన చెక్కులు పంపిణీ చేయబడ్డాయి. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ ఆదిత్య మాట్లాడుతూ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిధుల పంపిణీలో అత్య ధిక సంఖ్య లో పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ నిధుల ద్వారా అవసరమైనవారికి సహాయం అందిం చడం ద్వారా ప్రజల సంక్షేమానికి కృషి చేయడమే లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 623 మంది లబ్ధిదారులకు రూ.6.13 కోట్ల నిధులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమం ద్వారా నరసరావుపేట, సంతగూడిపా డు, ములకలూరు, ఎండుగుంపాలెం, గోగులపాడు, కొత్తపల్లి, కర్లకుంట, పెద్దరెడ్డిపాలెం, పలపాడు, కంభంపాలెం వంటి ప్రాంతాల్లోని లబ్ధిదారులకు సహాయం అందింది. ముఖ్యమంత్రి సహాయనిధి కింద పంపిణీ చేసిన చెక్కులు వైద్య చికిత్స, ఇతర అత్యవసర అవసరాల కోసం ఉపయోగించబడతా యి. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని అనేక మంది పౌరులకు వైద్య సహాయం అందే అవకాశం కల్పించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి టిడిపి కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి అవగాహన ర్యాలీ పరీక్షలు ఉచితం

### - సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు




**సత్తెనపల్లి, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం ( డిసెంబర్ 1 ) ను పురస్కరించుకుని శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో హెచ్ఐవి/ఎయిడ్స్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, పల్నాడు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు. దిశ', 'హ్యాండ్సప్ కంపోజిషన్' (హెచ్ఐవి/ఎయిడ్స్ స్ట్రాటజీ విభాగం) ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మణరావు మాట్లాడుతూ కీలక సూచనలు చేశారు. ప్రజలందరూ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధి పట్ల సరైన అవగాహన కలిగి ఉండాలని, అసలు హెచ్ఐవి ఏ విధంగా సోకుతుందనే విషయంపై ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని సూచించారు. ఉచితంగా పరీక్షలు హెచ్ఐవి నిర్ధారణ పరీక్షలను ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలోనూ పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తారని డాక్టర్ లక్ష్మణరావు తెలిపారు. అంతేకాకుండా, పరీక్ష ఫలితాలను అత్యంత గోప్యంగా ఉంచుతారని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎం డాక్టర్ కృష్ణమూర్తి, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ, ఐసీటీసీ కౌన్సిలర్ పెరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ సుభాని, స్టాఫ్ నర్స్ అనూష, ఇతర హెడ్ నర్సులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కేసులలోని ముగ్గురు బైండోవర్



**వినుకొండ మేజర్ న్యూస్ :** ఈపూర్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో మద్యం కేసులలో వున్న రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన ఒకరిని, కొత్తపల్లి కి చెందిన ఒకరిని, నల్లగర్లపాడు గ్రామానికి చెందిన ఒకరిని ఈ రోజు రొంపిచర్ల మండల తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేయడం జరిగింది. సర్కిల్ పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు

## జడ్పీ లో కళ్ళు తిరిగి పడిపోయిన మహిళ కళాశాల విద్యార్థిని



**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్:** గుంటూరులోని మహిళా కళాశాలలో చదివే విద్యార్థులు ప్రతి సంవత్సరం రెండు నెలలపాటు నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఇంటర్న్ షిప్ చేయడం పరిపాటి. ఈ కార్యక్రమంలో భాగంగానే గుంటూరులోని నా సెంటర్లో ఉన్న మహిళా కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులు శనివారం ఇంటర్న్ షిప్ కార్యక్రమంలో భాగంగా కళాశాల నుండి కొంతమంది విద్యార్థులు జడ్పీ కార్యాలయానికి వచ్చారు. కళాశాల నుండి విద్యార్థులను తీసుకువచ్చిన ఇంచార్జి జిల్లా పరిషత్ కార్యాలయంలోని ఉద్యోగులకు సదరు విద్యార్థులను అటెండెన్స్ మేరకు అప్పగించి వెళ్లిపోయిన గంటలోపే ఇద్దరు విద్యార్థినిలు కళ్ళు తిరుగుతున్నాయి అంటూ టీం లీడర్ కు చెప్పడం జరిగినది. వారిలో భార్గవి అనే ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని పూర్తిస్థాయిలో నీరసంతో పడిపోవడం జరిగినది. సదరు విద్యార్థినిలను జిల్లా పరిషత్ కార్యాలయం తీసుకొచ్చిన ఇన్చార్జి లేకపోవడంతో చొరవ చూపిన జిల్లా పరిషత్ కార్యాలయం ఉద్యోగులు హుటాహుటిన సదరు విద్యార్థిని హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనపై విద్యార్థినులతో మాట్లాడిన నేటి దినపత్రిక సూర్యప్రతినిధికి ఉదయం హాస్టల్ లో పెట్టిన ఫుడ్ బాగా లేకపోవడం వలన ఇలా జరిగి ఉండవచ్చునని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ సైతం హాస్టల్కు వచ్చినప్పటికీ పెద్దగా మార్పు ఏమి రాలేదని, మరొకమారు జిల్లా కలెక్టర్ జోక్యం చేస్తుకుని ఫుడ్ మంచిగా ఉండేలా చూస్తే బాగుంటుందనే అభిప్రాయాన్ని విద్యార్థినిలు వ్యక్తం చేశారు.

## చికిత్స పొందుతూ హెూంగార్డు మృతి

తెనాలి, మేజర్ న్యూస్ :రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెూంగార్డు చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసిన త్రీ టౌన్ పోలీసులు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రం అమృతలూరు కు చెందిన శ్రీనివాసరావు(37) పోలీస్ కంట్రోల్ రూమ్ పరిధిలో హెూంగార్డుగా పట్టణంలో పనిచేస్తున్నాడు. ఈనెల 24న విధులు ముగించుకొని ఇంటికి వెళుతూ బైక్ మీద నుంచి పడి గాయపడ్డాడు. ప్రాథమిక చికిత్సతో ఉపశమనం పొందిన శ్రీనివాసరావుకు శుక్రవారం రాత్రి వాంతులు కావడంతో కుటుంబ సభ్యులు అతనిని తెనాలి ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం








**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:**వట్టిచెరుకూరు మండలంలోని పలు గ్రామాల పరిధిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం ప్రారంభత్సవం నిర్వహించారు. పెమ్మసాని మాట్లాడుతూ ఊరి పేరులో తీయదనం ,గుండె నిండా వ్యవసాయం ,చదువుపై మమకారం పెంచుకున్న వట్టి చెరుకూరు గ్రామ ప్రజలకు, రైతులకు నా హృదయపూర్వక నమస్కారాలు అంటూ మొదలు పెట్టి,మండల పరిధిలో గ్రామ పెద్దలు నాయకులు ప్రజల ఆధ్వర్యంలో తీర్చిదిద్దుకున్న చెరువును చూసి చాలా ఆనందం వేసింది అన్నారు. అందులో ఉన్న చెరువు మట్టిని తొలగించి ఊరి బాగు కోసం ఉపయోగించుకోవడం అన్నది మరిన్ని గ్రామాలకు, మండలాలకు స్ఫూర్తి కలిగించే అంశం కొనియాడారు. 2019 24 మధ్యలో కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి రూ. 14 వేల కోట్ల రూపాయలను జలజీవన్ మిషన్ ద్వారా అందజేసింది అని, కానీ వైసీపీ ప్రభుత్వం ఆ నిధులను పట్టించుకోకుండా వదిలేయడం వల్ల ఆ నిధులు ఉపయోగించకుండానే వెనక్కి వెళ్లిపోయాయి. చివరకు ఆ పథకం నిధులు వేస్ట్ అయ్యాయి అన్నారు. మన కూటమి ప్రభుత్వం వచ్చాక తిరిగి ఆ పథకాన్ని తిరిగి రాష్ట్రానికి ఉపయోగపడేలా అమల్లోకి తీసుకురావడం జరిగింది. రాష్ట్రానికి ఆదాయం పెరగడం లేదు కానీ, సంక్షేమ పథకాలకు మాత్రం ఖర్చులు తగ్గడం లేదు. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా అత్యధికంగా ఇచ్చే పెన్షన్ల విలువ రూ. 2వేలు మాత్రమే అని, ఆంధ్రప్రదేశ్లో ఒక పెన్షన్ లకి ఏడాదికి రూ. 35 వేల కోట్లను ఖర్చు పెడుతున్నాము. తల్లికి వందనం, ఫ్రీ బస్సు, అన్నదాత సుఖీభవ తదితర అన్ని పథకాలకు సంబంధించి దాదాపు రూ. 65 వేల కోట్లకు పైగా నిధులను మన రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెడుతుంది. ఇవేగాక మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు మన కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేయవలసి ఉంది. ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నింటినీ ప్రజలు గమనించాలి. దీనికి తోడు రాష్ట్రానికి భారీ పరిశ్రమలు వస్తే, పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వంలో ఇచ్చే పథకాలకుగాను 60% సెంట్రల్ ఫండ్స్ ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం నుంచి మిగిలిన 40% మ్యాచింగ్ ఫండ్ ఇవ్వాలి. అయితే ఆ మ్యాచింగ్ ఫండ్ అందజేసే విధంగా రాష్ట్రానికి ఆదాయం అంతగా లేదు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్ ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ఎక్కడ సంక్షేమ పథకాల విషయంలో వెనక్కి తగ్గడం లేదు. గుంటూరు ఛానల్ కూడా మన జిల్లాలో దాదాపు మూడు దశాబ్దాల కల. దాదాపు 11 మండలాలకు పైగా ఉపయోగపడే ఈ గుంటూరు ఛానల్ పనులను త్వరలోనే మొదలుపెడతామని భరోసా ఇస్తున్నాము. మన ప్రాంత ప్రజల కోసం ప్రాంత అభివృద్ధి కోసం నేను ఇక్కడున్న, ఎక్కడన్నా, ఢిల్లీలో ఉన్నా సరే, కృషి చేస్తూనే ఉంటానని స్పష్టం చేస్తున్నాను అని తెలిపారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ, వట్టిచెరుకూరు మండలంలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను వరుసగా కల్పిస్తున్నాం అని,ప్రజల కోరిన విధంగా ప్రముఖ ప్రాంతాలలో కావాల్సిన సి.సి రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, షెడ్లులు అందజేస్తున్నాం,రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ విజయం అందజేయాలని కోరుతున్నాం అన్నారు. సి ఎం అర్ ఎఫ్ చెక్కుల పంపిణీ:కార్యక్రమం అనంతరం వట్టిచెరుకూరు మండల పరిధిలోని అర్హులైన వారికి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కింద సి ఎం అర్ ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే రామాంజనేయులు , కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని కలిసి అర్హులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధికారులు నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం ప్రజాక్షేత్రంలోనే,సమస్యలపై వెంటనే పరిష్కారానికి చర్యలు

- శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి
- అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా పూర్తవ్వాలి
- 11వ డివిజన్ లో పర్యటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్.



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :**ప్రజాక్షేత్రంలోకి వెళ్లి స్వయంగా సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శనివారం ఉదయం స్థానిక 11వ డివిజన్ చిద్వాయ్ నగర్ లో మునిసిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ పర్యటించారు. ప్రతి వీధిలోకి వెళ్లి శానిటేషన్ ను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలువలు ఎన్ని రోజులకు ఒకసారి తీస్తున్నారు ? పొడి చెత్త, తడి చెత్త వేరుగా తీసుకుంటున్నారా ? మంచినీటి సరఫరాలో ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని వివరాలు తీసుకున్నారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేశారు. ఆయా సమస్యల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. దీంతోపాటు ఆ ప్రాంతంలో రోడ్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక గుంటూరు తూర్పు నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఆయా అభివృద్ధి పనుల్లో నాణ్యత ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. రాష్ట్రం ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని, అమరావతి రాజధాని అద్భుతంగా నిర్మాణమవుతోందని చెప్పారు. ఇలాంటి రాజధాని ప్రాంతంలో గుంటూరు ప్రజలకు ఉండటం అదృష్టమని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో ఉద్యోగ, వ్యాపార అవకాశాలు మెరుగ్గా రానున్నాయని చెప్పారు. యువత తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుని అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ మైనారిటీ కమిషన్ డైరెక్టర్ పఠాన్ జమీర్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాన్, ఎస్ ఏం మజేరుద్దీన్, హన్ను, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## మారిసుపేటలో ఆక్రమణల తొలగింపు



**తెనాలి, మేజర్ న్యూస్ :**రోడ్లపై వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని త్రీ టౌన్ సీఐ సాంబశివరావు హెచ్చరించారు. మారిసుపేట స్వతంత్ర విహార్ హెూటల్ వద్ద నుండి రెండు గేట్ల మధ్య ప్రాంతంలో ఆయన శనివారం సందర్శించారు. రోడ్ల వెంట ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు. వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. రోడ్ల ఆక్రమణలతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. దీనిపై తరచూ పిర్యాదులు వస్తున్నాయన్నారు. రోడ్లకిరువైపులా ఆక్రమణలు తొలగించాలని ఆదేశించారు.

## 20 మంది రౌడీషీటర్ల బైండోవర్



**తెనాలి, మేజర్ న్యూస్ :**రౌడీషీటర్లు సంఘ విద్రోహ చర్యలకు పాల్పడినా, శాంతి భద్రతలకు విఘాతం కల్పించిన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ కె వి గోపాలకృష్ణ హెచ్చరించారు. తెనాలి త్రీ టౌన్ పరిధిలోని 20 మంది రౌడీషీటర్లను శనివారం తహసీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. రౌడీషీటర్ల నేరచరిత్రను ఆయన పరిశీలించారు. వారిపై ఉన్న వేడుక వివరాలను అడిగి తెలుసుకున్నారు. పద్ధతి మార్చుకోకపోతే కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఒక్కొక్కరిని రూ. 2 లక్షల బైండవర్ చేశారు. బైండోవర్ చేశాక కేసులు నమోదైతే జైలుకు పంపుతామన్నారు. ఇటీవల వన్ టౌన్ పరిధిలో ఓ రౌడీషీటర్ బైండోవర్ చేశామని, కొద్ది రోజుల్లోనే వివాదంలో పాల్గొన్న కారణంగా పిడి యాక్ట్ నమోదు చేసి జైలుకు పంపామని తెలిపారు. త్రీ టౌన్ సీఐ సాంబశివరావు మాట్లాడుతూ ఆకతాయి చేష్టలు, దందాలు, జులుం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజానీకానికి ఇబ్బందులు కకలగకుండా వ్యవహరించాలని సూచించారు.

# ఎన్జీవో ఎన్నికల్లో బిక్షాలు ప్యానల్ విజయం





తెనాలి, మేజర్ న్యూస్: ఏపీ ఎన్జీవో అసోసియేషన్ తెనాలి యూనిట్ ఎన్నికలు శనివారం జరిగాయి. ఈ ఎన్నికల్లో రెండు ప్యానెల్ లు పోటీ చేశారు. ఒక్కో ప్యానల్ నుండి 16 మంది పోటీలో నిలిచారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా వి భిక్షాలు, కార్యదర్శిగా ఎం సాయి కృష్ణ, ట్రెజరర్గా అనిల్ కుమార్ గెలుపొందారు. ఈ ఎన్నికల్లో బిక్షాలు ప్యానల్ 218 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థి మోహన్ చౌదరి ప్యానెల్పై గెలుపొందారు. కొత్తపేటలోని ఎన్జీవో అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా కె ఎన్ సుకుమార్ వ్యవహరించారు. 1059 ఓట్లకు గాను 874 ఓట్లు పోలయ్యాయి. ఎన్నికలు మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగాయి. అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఏడు రౌండ్లు కొనసాగాయి. తొలి రౌండ్ నుండి వి బిక్షాలు ప్యానల్ ఆధిపత్యం కొనసాగింది. లెక్కింపు ప్రక్రియ రాత్రి 10 గంటల వరకు కొనసాగుతున్నది. ఎన్నికల ఫలితాలు అధికారికంగా ప్రకటించేందుకు మరికొంత సమయం పడుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.



ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శి, ట్రెజరీ

# బాలల్లో సృజనాత్మకత పెంచేందుకే బాలోత్సవం

## – రోటరీ డిస్టిక్ చైర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్న ప్రభాకర్





మంగళగిరి మేజర్ న్యూస్ : బాలల్లో నైతికత, సృజనాత్మకత, క్రమశిక్షణ పెంచే విధంగా బాలోత్సవం ఉపయోగపడుతుందని రోటరీ డిస్టిక్ చైర్ క్లబ్ అడ్మినిస్ట్రేషన్ అన్నే రత్న ప్రభాకర్ అన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడవ పిల్లల పండగ శనివారం మంగళగిరి పట్టణంలోని అరవింద మోడల్ స్కూల్లో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని అన్నే రత్న ప్రభాకర్, బాలోత్సవ పతాకాన్ని అమరావతి బాల ఉత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం మూడవ పండగ అధ్యక్షులు వివి ప్రసాద్ అధ్యక్ష వహించారు. అన్నే రత్న ప్రభాకర్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ బాలోత్సవ కార్యక్రమం 1991 సంవత్సరం కొత్తగూడెంలో జరిగిందని అన్నారు. అయితే ఆ తర్వాత ఎక్కడ కనిపించలేదని, మంగళగిరిలో బాలోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. బాలల వ్యక్తిత్వ వికాసం, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. చదువు ఒకటే కాదని బాలల్లో ఉన్న సృజనాత్మకత, నైతికత వెలికి తీయాలని అన్నారు. మంగళగిరి రోటరీ క్లబ్ ఈ ప్రాంతంలో చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఆహ్వానించినందుకు ఆనందంగా ఉందని అన్నారు. అమరావతి బాలోత్సవ కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ సంవత్సరం బాలోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా 50 చోట్ల జరుగుతున్నాయని అన్నారు. 2017 సంవత్సరంలో ప్రారంభమై జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం బాలల చేత మాక్ అసెంబ్లీ నిర్వహించడం మంచి కార్యక్రమాన్ని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలో జరిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లలు ఆటపాటలతో పాటు, అన్ని రకాల ఈవెంట్స్ లో పాల్గొనాలని కోరారు. వచ్చే సంవత్సరం 100 బాలోత్సవం జరపాలని, పాఠశాలలో మాక్ అసెంబ్లీ నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. మంగళగిరి అమరావతి బాలోత్సవం కమిటీ ఉపాధ్యక్షులు, సి ఎ టి అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ ఆర్ మోహన్ రావు మాట్లాడుతూ బాలోత్సవం ఎందుకు జరపాలంటే పిల్లల్లో బాధ్యతలు గుర్తు చేయడానికి అని అన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలలో ర్యాంకుల కోసం నిరంతరం బాలలపై రుద్దుతున్నారని అన్నారు. వచ్చే 15 సంవత్సరాల తర్వాత బాలలు ప్లే గ్రౌండ్ అంటే ఏమిటని ప్రశ్నించే అవకాశం ఉందని అన్నారు. మంచి నడవడికను అలవర్చుకోవాలని బాలలను కోరారు. బాలల్లో టాలెంట్ న గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కమిటీ గౌరవాధ్యక్షులు నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి బాలోత్సవం ఈ ప్రాంతంలో జరుపుతున్నామని అన్నారు. పిల్లల్లో నాటికలు, నృత్యం కోరికలను బయటకు తీసేందుకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కమిటీ కార్యదర్శి పి రాజశేఖర్ మాట్లాడుతూ బాలలకు చదువు ఒకటే సరిపోదని, చదువుతోపాటు ఆటపాటలు పిల్లల అభిరుచులను గుర్తించి అవగాహన పెంచుకునే విధంగా చేయాలని కోరారు. అదేవిధంగా సెల్ఫోన్లకు దూరంగా బాలలు ఉండాలని కోరారు. సెల్ ఫోన్ల వలన అనారోగ్యం, మెదడు దెబ్బతింటుందని అన్నారు. బాలోత్సవం గౌరవ సలహాదారు లు వల్లభనేని వాణి మాట్లాడుతూ సమాజం సక్రమంగా లేదని మాట్లాడటం కన్నా ఎలా బాగు చేయాలి అనేది ఆలోచించాలని కోరారు. బాలల్లో మంచితనాన్ని పెంచే విధంగా కార్యక్రమాలను చేపట్టాలని కోరారు. తల్లిదండ్రులు కూడా విరివిగా బాలోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. బాలోత్సవం కోశాధికారి గాది సుబ్బారెడ్డి మాట్లాడుతూ బాలోత్సవ కార్యక్రమంలో బాలలు కేరింతలు కొడుతూ ఆటపాటల్లో పాలుపంచుకుంటున్నారని అన్నారు. ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు బాలలు మంచి పేరు తీసుకొచ్చే విధంగా ఉండాలని అన్నారు. బాలోత్సవం గౌరవ సలహాదారు వి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్ మాఫియా రాష్ట్రంలో పెరిగిపోతుందని అన్నారు. నెల్లూరులో డ్రగ్ మాఫియా హత్య చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవ బాధ్యులు పి ఐజాక్ న్యూటన్, మంగళగిరి తాడేపల్లి బాల ఉత్సవ కమిటీ కార్యదర్శి ఎస్ బాలకృష్ణ, మాజీ మంగళగిరి రోటే క్లబ్ ప్రతినిధులు గాజుల శ్రీనివాసరావు, అందే మురళి, మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కార్యదర్శి చాగంటి అరవింద్, సింహాద్రి సుమ, యు రాజశేఖర్, మంగళగిరి తాడేపల్లి బాల ఉత్సవ మూడో పిల్లల పండుగ ప్రధాన కార్యదర్శి ఆర్ శాంతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా డ్రగ్ రహిత సమాజాన్ని నిర్మించాలం టూ ప్రతిజ్ఞ చేయించారు. జానపద నృత్యం, శాస్త్రీయ నృత్యం, విచిత్ర వేషధారణ, దేశభక్తి గీతాలాపన, ఫ్యాన్సీ డ్రెస్, లఘు నాటిక, రైమ్స్ తెలుగు, ఇంగ్లీష్, చిత్రలేఖనం, వ్యాసరచన తెలుగు ఇంగ్లీష్, కవితా రచన తదితర పోటీలు నిర్వహించారు.



# రైస్ మిల్లు ను పరిశీలించిన జెసి శ్రీ వాత్సవ



దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ రైస్ మిల్ ను శనివారం జెసి శ్రీవాత్సవ పరిశీలించారు. మండల పరిధిలోని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యమును రైస్ మిల్లులో భద్రపరచాలంటూ రెవెన్యూ సిబ్బందికి, వ్యవసాయ సిబ్బందికి సూచనలు చేశారు. వివిధ మండలాల నుండి ఇప్పటికే వరి ధాన్యమును భద్రపరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఐ.సునీత, ఎంఏఓ విజయబాబు, జిడిసిఎంఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక దాడులను నిరోధించేందుకే ఫోక్సో చట్టం

## – గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ విద్య



మంగళగిరి మేజర్ న్యూస్ : బాలలపై జరుగుతున్న లైంగిక దాడులను నిరోధించేందుకే ఫోక్సు చట్టం అమలులోకి వచ్చిందని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్ విద్య అన్నారు. గుడ్ షెఫర్డ్ సిస్టర్ సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం మంగళగిరి – తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఉండవల్లి ఎంపీపీ పాఠశాల వద్ద బాలికలపై లైంగిక దాడుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో... బాలికలపై లైంగిక దాడులు ప్రపంచవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నాయని, ప్రతి ఐదు మంది బాలికల్లో ఒకరు వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. ప్రతి పది నిమిషాలకు ఒక బాలిక హింసకు బలైపోతుండడం కచ్చితంగా ఆందోళన కలిగించే విషయమన్నారు. ఇటువంటి దాడుల్లో ఎక్కువగా తెలిసిన వ్యక్తులు పాల్గొనడం విశేషమన్నారు. భారతదేశంలో గణనీయంగా పెరుగుతున్న సమస్య బాలికలపై జరిగే లైంగిక దాడులే అన్నారు. లైంగిక దాడులపై చిన్నారులు ఎవరికి చెప్పుకోవాలనే విషయంలో అవగాహన లేకపోవడమే కాకుండా మానవ మృగాళ్లు వారిని బలవంతంగా వేధించడం, బెదిరించడం వంటి పైశాచికత్వాన్ని ప్రదర్శిస్తున్నారని తెలిపారు. బాలలపై లైంగిక దాడులను నిరోధించేందుకు ఫోక్సో చట్టం అమలులో ఉందని, ఈ చట్టం ప్రకారం దోషులకు 10 సంవత్సరాల నుండి 20 సంవత్సరాల జైలు శిక్ష లేదా జీవిత ఖైదు కూడా విధించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ సిబ్బంది ఎ.పోతురాజు, కే.అనూష, ఎన్.నాగమణి, పి అనిల్ కుమార్, బాబుజగ్జీవన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ విద్యాలయంగా కే-రిడ్జ్ స్కూల్ ఎంపిక



स्वच्छ एवं हरित विद्यालय मूल्यांकन
Swachh Evam Harit Vidyalaya Rating
(2025-26)
Certificate of Participation
This certificate is being issued to K - RIDGE SCHOOL with UDISE+ Code 28327100767 for active participation in Swachh Evam Harit Vidyalaya Rating (2025-26).
The school has demonstrated a commitment to the national mission of water, sanitation, hygiene, environmental sustainability and nurturing responsible citizens for a greener future.
With a remarkable 5-Star rating, the school reflects a commitment to environmental values aligned with NEP 2020.
Rating Norms
90% - 100% : Excellent, Keep it up | 75% - 89% : Very Good | 51% - 74% : Good | 35% - 50% : Fair, Needs improvement | Below 35% : Poor, Needs considerable improvement

నరసరావుపేట రూరల్ మేజర్ న్యూస్ : నరసరావుపేట మండలం స్థానిక కే-రిడ్జ్ స్కూల్ కు ప్రభుత్వంచే ప్రతిష్టాత్మకమైన స్వచ్ఛ విద్యాల యం గా 5 స్టార్ రేటింగ్ పురస్కారం లభించింది అని స్కూల్ ప్రిన్సిపాల్ బర్నబాస్ తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశా ల పరిశుభ్రత హరిత వాతావరణం ప్లాస్టిక్ రహి త క్యాంపస్ సురక్షిత పారిశుధ్య వసతులు పర్యావరణ రహిత కార్యక్రమాల అమలులో విశిష్టంగా నిలిచినం దుకు ప్రభుత్వం గుర్తింపు ప్రకటించింది అని తెలియచేశారు. స్కూల్ చైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ అవార్డు మా స్కూల్ కి ఉపాధ్యాయులు విద్యా ర్థులు కలిసికట్టుగా చేసిన కృషికి ప్రతిఫలం అని తెలియ చేసారు. పరిశుభ్రత పర్యావ రణ పరిరక్షణ వంటి విలువలను విద్యార్థులు జీవితాంతం పాటించే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని తెలియచేసారు. పురస్కారం పొందిన సందర్భంగా డైరెక్టర్ కోమటినేని నాసరయ్య విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందిస్తూ భవిషత్తులో మరిన్ని కార్యక్రమా లు నిర్వహిస్తామని తెలిపారు.

# ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

దుగ్గిరాల మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామం లోని రైలుపేట వద్ద గల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం ఘనంగా కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణ జరిగింది. ఆలయ అర్చకులు కళ్యాణాన్ని వేదమంత్రాలు నడుమ నిర్వహించారు. భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొని కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం. 63011 07116

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు



**దుగ్గిరాల మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని ఈమని రైతు సేవ కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను శనివారం జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు ఎం.పద్మావతి పరిశీలించారు. ధాన్యములో తేమ శాతం, ధ్రువీకరణ కొనుగోలు అంశాలను కేంద్రం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ధాన్యం ఆరబోసిన రైతు కల్లాలను సందర్శించి రైతులతో మాట్లాడుతూ దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్మ రాదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఇంచార్జ్ ఏ డి ఏ ఆర్. విజయబాబు, విస్తరణ అధికారి ప్రజ్ఞాన్ బాబు, వి ఏ ఏ లు డి.సంసోనమ్మ, ఆర్.గోవిందమ్మ, ఎం పి ఈ ఓ లు రాఘవ, ఇందిరా, జిడిసిఎంసి సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# కోతలమీద ఉన్న వరి పంట పొలాలను పరిశీలించిన నకరికల్లు ఏవో కె దేవదాసు




**నకరికల్లు మేజర్ న్యూస్ :** నకరికల్లు మండలంలో మండల వ్యవసాయ అధికారి కే.దేవదాస్ ద్విత్వ తుఫాను అలర్ట్ నేపథ్యంలో నకరికల్లు గ్రామంలో కోతలుకోయటకు సిద్ధంగా ఉన్నటువంటి వరి పొలాలను సందర్శించి రైతులతో మాట్లాడుతూ కోతకోయుటకు సిద్ధంగా ఉన్నటువంటి వరి పొలాలను వెంటనే కంబైన్ హార్వెస్టర్ మిషన్ తో నూర్పిడి చేయించవలెనని, కోత కొయ్యగా వచ్చిన వరి ధాన్యమును పొలాల నుండి బయటకు తీసుకువచ్చి ఎత్తైన ప్రదేశంలో సురక్షితంగా భద్రపరుచుకోవాలని రైతులకు తెలియపరిచారు. 2-3 రోజుల్లో వరి కోతకోయుటకు సిద్ధంగా ఉన్న పొలాల కోతలను వారం పాటు వాయిదా వేసుకోవాలని రైతులకు తెలియపరిచారు. నకరికల్లు మండలంలో అన్ని రైతు సేవ కేంద్రాలను 12 క్లస్టర్ లాగా చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగినది. ఈ పంట నందు తమ పంట వివరాలు నమోదు చేసుకున్న రైతులు ఆయాయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాల్లోనే సిబ్బందిని సంప్రదించి పిపిసి పోర్టల్ లో తమ యొక్క పేర్లు నమోదు చేసుకున్నట్లయితే తదుపరి జి డి సి ఎం ఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రైతులను సంప్రదించి వారి యొక్క ధాన్యం శాంపిలను సేకరించి ధాన్యమును కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. గ్రేడ్" ఏ "రకం ధాన్యం కనీసం మద్దతు ధర ఒకక్వింటా 2389 రూపాయలు కాగా75 కేజీల బస్తా 1792 రూపాయలు అని రైతులకు తెలియపరిచారు.అంతేగాక గోనె సంచులు హమాలీల మరియు రవాణా చార్జీలు ప్రభుత్వమే భరిస్తుందని రైతులకు తెలియపరిచారు. రైతులు కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం అమ్మిన 24 గంటల్లోపే రైతులు యొక్క ఖాతా నందు నగదు జమ చేయబడుతుంది అని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ కే.దిలీప్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు వై.ప్రభాకరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది తో ప్రజలకు ఇబ్బంది



**వినుకొండ మేజర్ న్యూస్ :** శావల్యాపురం పోలీస్ స్టేషన్ కు సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు వచ్చే ప్రజలు, మహిళల పట్ల సిబ్బంది గౌరవంగా నడుచుకోవాలని, మర్యాద పూర్వకంగా మాట్లాడా లని డిఎస్పీ మేదరమెట్ల హనుమం తరావు సూచించారు. వార్షిక తనిఖీలో భాగంగా శనివారం వినుకొండ సర్కిల్ పరిధిలోని శావల్యాపురం.

# వివేకానంద కాలేజ్ తదితర కాలేజీలపై పన్ను ఎగవేత చర్యలు



**వినుకొండ మేజర్ న్యూస్ :** విఠంరాజుపల్లి పంచాయతీ పరిధిలోని శ్రీ వివేకానంద బీఈడీ తదితర కాలేజీ బిల్డింగ్ పన్నులు చెల్లించకుండా పంచాయతీ అభివృద్ధికి ఆటంకంగా ఉండటంతో కాలేజీ పై చర్యలు తీసుకుని గ్రామ అభివృద్ధికి సహకరించాలని గ్రామ ప్రజలు పిడియం నాయకులు గతంలో తాహసిల్దారు కి గ్రీవెన్స్ లో మెమోరాండం. ఇవ్వడం జరిగింది.

# క్రమశిక్షణకు మారుపేరుగా లయోలా విద్యాసంస్థలు పేరు గడించాయని

■ ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

– కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్





**గుంటూరు రూరల్ మేజర్ న్యూస్ :** క్రమశిక్షణకు మారుపేరుగా లయోలా విద్యాసంస్థలు పేరు గడించాయని కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ కొనియాడారు. గుంటూరు నల్లపాడు రోడ్డులోని లయోలా పబ్లిక్ స్కూల్ వజ్రోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులు తో కలిసి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శనివారం సాయంత్రం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పెమ్మసాని మాట్లాడుతూ.. విద్యార్థుల తమ చిన్నతనం నుంచి ప్రేమ మానవత్వం మంచితనం అలవర్చుకోవాలి. మనకు సహాయం చేసిన వ్యక్తులను ఏ రోజు కూడా మర్చిపోకూడదు. ఏదో ఒక రోజున మనకు సహాయం చేసిన వ్యక్తులకు మనం సహాయం అందించే అవకాశం వచ్చినప్పుడు వారిని మర్చిపోకూడదు. విద్యార్థులు తమ మనసుకు నచ్చిన పనిని చేసినప్పుడు అది వర్కులా కాకుండా ఇష్టమైన అలవాటులా మారుతుంది. లయోలా స్కూల్లో చదువుకొని ఎంతోమంది విద్యార్థులు గొప్ప గొప్ప వ్యక్తులుగా ఎదిగారు. ఇవాళ రేపు అపార్ట్మెంట్లో స్కూల్స్ నడుస్తున్న నేటి రోజుల్లో కూడా ఎంత పెద్ద గ్రౌండ్, భవనాలు, విద్యార్థులకు కావలసిన పరిపూర్ణ మౌలిక సదుపాయాలు అందిస్తూ విద్యార్థులకు చదువును అందిస్తున్న స్కూల్ యాజమాన్యానికి మా అభినందనలు అని ముగించారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ.. వేలాది మంది విద్యార్థులకు బోధన చేస్తూ, వారి భవిష్యత్తును తీర్చిదిద్దుతూ 60 వసంతాలు పూర్తి చేసుకున్న లయోలా పబ్లిక్ స్కూల్ నిర్వహకులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు మా అభినందనలు. ఒక వ్యక్తి ఊపిరి పోసుకున్న దగ్గర నుంచి ఊపిరి ఆగే వరకు మధ్య గల జీవిత ప్రయాణంలో సాధించే ఘనతలని ఒక జీవిత చరిత్రగా లిఖించుకోగలిగినప్పుడే ప్రతి విద్యార్థి తన జన్మను సార్థకం చేసుకోగలుగుతారు. సమాజంలో ఉన్నత స్థాయికి చేరిన ప్రతి వ్యక్తి నుంచి ఒక గొప్ప పాఠం నేర్చుకునే అవకాశం ఉంటుంది. విద్యార్థులు అలాంటి సక్సెస్ స్టోరీలు చదివినప్పుడు తెలుసుకున్నప్పుడు లేదా విన్నప్పుడు ఆయా అభ్యర్థులు పాటించిన పద్ధతులు నియమాలు ఒక జీవితాన్ని ఎంత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయనేది గమనించగలగాలి అని వివరించారు. ఈ సందర్భంగా సావనీర్ ను అతిథులు ఆవిష్కరించారు. పూర్వ విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో బిషప్ సిహెచ్ భాగ్యయ్య, ఆంధ్ర తెలంగాణ జీసస్ స్టెనిస్ లూయిస్, ఏఎన్నార్ ఇండియా లిమిటెడ్ చైర్మన్ మహేష్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ సహాయరాజ్ మార్క్, లయోలా సుపీరియర్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ ఆంటోనీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఐటియు 18వ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శనివారం ఏపీ అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు 18వ అఖిలభారత మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నం లో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలలో మార్పు చేసి కార్పొరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా గతంలో ఎనిమిది గంటల పని దినాన్ని ఇప్పుడు 12 గంటలు పనిచేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రభుత్వం వచ్చి 16 నెలలు దాటినా గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలు అమలు చేస్తుందని ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని అంగన్వాడీలకు కనీస వేతనం ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న 1810 మినీ వర్కర్లకు గైడ్లైన్స్ రూపొందించి అమలు చేయాలని అంగన్వాడీలకు టీఏడీఏలు ఇవ్వాలని సంక్షేమ పథకాలు అమలు చేయాలని అన్ని యాపులు కలిపి ఒక యాప్ గా మార్చాలని సెంటర్ నిర్వహణ కు 5G ఫోన్లు ఇవ్వాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని గ్రాడ్యుటీ అమలు చేయాలని వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలని లబ్ధిదారులకు ఆయిల్ కందిపప్పు క్వాంటిటీ పెంచాలి అని మెమో చార్జీలు పెంచాలని ఉచిత గ్యాస్ సరఫరా చేయాలని ప్రీస్కూల్ పిల్లలకు తల్లికి వందనం పథకాన్ని అమలు చేయాలి అని ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరూ అంగన్వాడి సెంటర్ లో ఉండాలని జీవో ఇవ్వాలని ప్రీస్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ ఇవ్వాలని ఈ సమస్యలు పరిష్కారం చేయాలని అన్నారు సిఐటియు మండల కార్యదర్శి జి రాజా రమేష్ మాట్లాడుతూ డిసెంబరు 12వ తేదీ గుంటూరు కలెక్టర్ ఆఫీస్ వద్ద జరిగే నిరసన కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వర కుమారి కే పావని పి భాగ్యలక్ష్మి హిందు వాణి ఎస్ సహజ సిహెచ్ ధనశ పి కనకవల్లి తదితరులు పాల్గొన్నారు.

# పెంచలయ్య మృతికి కారణమైన డ్రగ్స్ ముఠాని వెంటనే అరెస్టు చేయాలి

## – డి.వై.ఎఫ్.ఐ

**గుంటూరు జిల్లా పరిషత్ మేజర్ న్యూస్ :** నెల్లూరు నగరంలో డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్న డి.వై.ఎఫ్.ఐ నెల్లూరు రూరల్ నాయకులు పెంచలయ్యను హత్య చేసిన డ్రగ్స్ ముఠాని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా కన్వీనర్ వై.కృష్ణకాంత్ ఒక ప్రకటనలో కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ అంతం – డి.వై.ఎఫ్.ఐ పంతం అనే నినాదంతో రాష్ట్ర వ్యాపితంగా డ్రగ్స్, గంజాయి, మత్తుపదార్థాలపై యువతలో అవగహాన కల్పించడానికి సదస్సులు, విద్యార్థులకు, యువకులకు అవగహాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ నేపథ్యంలో నెల్లూరు నగరంలో కూడా డి.వై.ఎఫ్.ఐగా డ్రగ్స్‌కు వ్యతిరేకంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరగుతుంది. పెంచలయ్య ఈ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడంతో పాటు స్థానికంగా యువతలో ఆవగహాన కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. వారి వ్యాపారానికి నష్టం వాటిల్లుతుందని పిల్లలను స్కూల్ నుండి తీసుకువచ్చే క్రమంలో కాపుకాచి అత్యంత కీరతంగా నరికి హత్య చేశారని, ఈ హత్యకు కారణమైన డ్రగ్స్ ముఠాని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పెంచలయ్య స్ఫూర్తితో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తామన్నారు.

# సేవే మార్గం జగనే ఆదర్శం

## 55వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్



**గుంటూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా, గుంటూరు నగరపాలక సంస్థలో ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ తనపై నమ్మకం ఉంచి తనను గెలిపించిన 55వ డివిజన్ లోని ప్రజల అభివృద్ధిని కాంక్షిస్తూ రాజకీయాలను పక్కనపెట్టి సేవే మార్గం.. జగనే ఆదర్శం.. అంటూ అభివృద్ధి కార్యక్రమాలను పర్యవేక్షిస్తూ ప్రజల అవసరాల మేరకు అధికారులతో కలిసి పనులు చేస్తున్నట్లు 55వ డివిజన్ కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ పేర్కొన్నారు. ఎన్నికలు ఉన్నప్పుడే రాజకీయాలు చేస్తామని, గెలిచి ప్రమాణం చేసి పదవి బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలో సీఎం ఎవరైనా, నగర పాలక సంస్థలో ఏ పార్టీ అధికారంలో ఉన్న అధికారులను సమయనం చేసుకుంటూ తమ డివిజన్లోని ప్రజల అవసరాలను తీర్చుకుంటూ ముందుకు వెళుతున్నట్లుగా ఆయనే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే శనివారం 55 వ డివిజన్ అభివృద్ధిలో భాగంగా జిఎంసి అధికారులతో కలిసి సిల్ట్ పనులను పర్యవేక్షించారు. ప్రజల అవసరాలను తీర్చడమే ప్రధాన ధ్యేయంగా, డివిజన్ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాజకీయాలను పక్కనపెట్టి డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కారం చేసుకుంటూ వారి అవసరాలు తీర్చుకుంటూ అవసరమైన ప్రదేశాలలో అభివృద్ధి పనులు చేపడుతూ ముందుకు సాగుతున్నామని ఇందుకు మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి తమకు ఆదర్శమని 55వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ పాపతోటి అంబేద్కర్ వెల్లడించారు.

# చోరీ కేసులో ముగ్గురు వ్యక్తులు అరెస్ట్ , వివరాలు వెల్లడించిన ఎస్పీ



**గుంటూరు జిల్లా క్రైమ్, మేజర్ న్యూస్:** వివిధ ప్రాంతాల్లో చోరీలకు పాటుపడిన ముగ్గురు వ్యక్తులను మేడికొండూరు పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్టు వివరాలను జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ శనివారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు.ఈనెల ఫోటో తేదీన మేడికొండూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీ జరిగింది. అగంతకుడు ఇంటి తలుపు తాళం పగులకొట్టి, బీరువా తెరిచి చేసి, అందులో ఉన్న షుమారు 86 గ్రాములు బంగారపు వస్తువులు, సుమారు 150 గ్రాములు వెండి వస్తువులు, మరియు 40,000/- రూపాయలు డబ్బులు చోరీ చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో కేవలం 20 రోజుల్లోనే కేసును చేధించినారు. సుమారు 12 లక్షల విలువైన బంగారం, వెండి, సెల్ ఫోన్ మరియు బైకు స్వాధీనం చేసుకున్నారు. మేడికొండూరు సీఐ షేక్.నాగూర్ మీరా, ఐటీ కోర్ సీఐ నిస్సార్ బాషా ని, వారి సిబ్బందిని ఎస్పీ అభినందించారు. నిందితులైన దేవరకొండ.రాంబాబుపై పాయకాపురం పోలీసు స్టేషన్, విజయవాడ నందు సస్పెక్ట్ షీట్ ఉంది. తుపాకుల.వెంకటేష్ పై చిలకలూరి పేట టౌన్ పోలీసు స్టేషన్ నందు సస్పెక్ట్ షీట్ ఉన్నట్లు, మరొక నిందితుడు బొమ్మల.విజయ్ పై చిలకలూరి పేట టౌన్ పోలీసు స్టేషన్ నందు రౌడీ షీట్ ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. వీరు గతంలో గుంటూరు జిల్లా మేడికొండూరు మండలం, పాలడుగు గ్రామములో, పల్నాడు జిల్లా, ముప్పాళ్ళ మండలం పలుదేవర్లపాడు గ్రామములో... చీమకుర్తి మండలం మర్రిచెట్టు పాలెం గ్రామములో దొంగతనాలు చేసినట్లు నేరములు ఒప్పుకోవడం జరిగింది.అరెస్ట్ చేసిన ముగ్గురు నిందితుల వద్ద నుండి సుమారు 88 గ్రాముల గ్రాముల బంగారం, 82 గ్రాముల వెండి, ఒక పల్సర్ బైకు, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందిని ఎస్పీ సూచించారు. కేసులో ప్రతిభ కనబరిచిన తుళ్లూరు డి.ఎస్.పి మురళీ కృష్ణ, మేడికొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ %ాఖ% నాగూర్ మీరా సాహెబ్, ఎస్సై ఖాజీ బాబు, మరియు వారి సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సాదిక్, కానిస్టేబుళ్లు జాన్ సైదా, ప్రవీణ్ కుమార్, . సురేష్, ఐటీ కోర్ కానిస్టేబుళ్లు సిల్వెస్టర్, ఉపేంద్రలను ఎస్పీ అభినందించి, ప్రశంసా పత్రాలను అందించారు.

## జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంప్‌కు నిర్మల ఫార్మసీ విద్యార్థి ఎంపిక



**మంగళగిరి, మేజర్ న్యూస్:**డిసెంబర్ 9వ తేదీ నుంచి 18వ తేదీ వరకూ హిమాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి అడ్వెంచర్ క్యాంప్‌కు మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు నిర్మలా ఫార్మసీ విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి శనివారం తెలిపారు. భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రతి సంవత్సరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల కోసం అడ్వెంచర్ క్యాంపులను నిర్వహిస్తోందని, అందులో భాగంగా హిమాచల్ ప్రదేశ్‌లోని అబ్ విమాస్ రివర్ రాఫ్టింగ్ సెంటర్, పిరడిలో అడ్వెంచర్ క్యాంప్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తరఫున మొత్తం 10 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎంపిక కాగా వారిలో నిర్మల ఫార్మసీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్, బి ఫార్మసీ విద్యార్థి సి హెచ్. కార్తికేయ శ్రీరామ్ ఈ ప్రతిష్ఠాత్మక శిబిరానికి ఎంపికైనట్లు తెలిపారు. ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలలో అతని నిబద్ధత, సేవాభావం, చురుగ్గా పాల్గొనడం, నాయకత్వం వంటి లక్షణాలు ఈ అవకాశాన్ని పొందడానికి కారణమైనట్లు తెలిపారు.ఈ అడ్వెంచర్ క్యాంప్‌లో పాల్గొనే వాలంటీర్లు రివర్ రాఫ్టింగ్, మౌంటైన్ క్లైంబింగ్, ట్రెక్కింగ్, సాహస క్రీడాకార్యక్రమాలు, నాయకత్వ నైపుణ్యాలపై ప్రత్యేక శిక్షణ పొందనున్నారని, యువతలో ధైర్యం, జట్టు భావం, సమస్య పరిష్కార నైపుణ్యాలు సాహస స్ఫూర్తిని పెంపొందించడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి, ఫ్యాకల్టీ సభ్యుడు వి. జోజి బాబు, విభాగాధిపతులు అధ్యాపకలు సి హెచ్. కార్తికేయ, కళాశాల జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. రేఖా నరేష్ బాబు లు విద్యార్థి శ్రీరామ్ కు అభినందనలు తెలిపారు.

## చల్లవారిపాలెం లో నిర్మాణ పనులకు శంకుస్థాపన



**గుంటూరు రూరల్, మేజర్ న్యూస్:**గుంటూరు రూరల్ మండలం చల్లవారిపాలెం నందు %=ఒదీ% రోడ్డు నుండి వెంకట్ క్లినిక్ వరకు 10 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు నిర్మాణం మరియు 15 లక్షల వ్యయంతో నిర్మించిన కల్వర్టు నిర్మాణాన్ని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా.బూర్ల రామాంజనేయులు ప్రారంభించారు.

## రైతులు ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు అమ్మండి



**తెనాలి, మేజర్ న్యూస్** :ధాన్యం కొనుగోలు ప్రక్రియను గుంటూరు జిల్లా సంయుక్త వ్యవసాయ సంచాలకులు యం పద్మావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తెనాలి మండలం హాఫ్ పెట్, కొలకలూరు, పెదరవూరు రైతు సేవా కేంద్రం లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పరిశీలించారు. గ్రామంలో వరి పంట కోతలు ఏ మేరకు జరిగింది, ధాన్యంలో తేమ శాతం ధృవీకరణ, కొనుగోలు షెడ్యూలు మొదలగు అంశాలను ధాన్యం కొనుగోలు కేంద్రం సిబ్బందిని అడిగి తెలుసుకొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా ధాన్యం సేకరణ జరగాలని ఆదేశించారు. అనంతరం ధాన్యం ఆరబోసిన రైతు కల్లాలను సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతులు దళారులకు తక్కువ ధరకు ధాన్యం అమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మద్దత్తు ధరలు అమ్ముకోవాలని సూచించారు. రానున్న రెండు రోజుల్లో జిల్లాలో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తున్న నేపథ్యంలో పంట కోతలు వాయిదా వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తెనాలి మండల వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు, తెనాలి ఇంచార్జి ఏడిఏ ఆర్ విజయ బాబు, విస్తరణ అధికారి మురళి విఏఏ లు నాగరాజు, శ్రీనివాస్, విజయ్, జీడీఎంఎస్ సిబ్బంది మరియు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ వాళ్లకి కృతజ్ఞతలు తెలియజేసిన -శ్రీమతి యశోద



**వినుకొండ మేజర్ న్యూస్:**పాఠశాలల కు అవసరమ్కెన స్టేషనరీ తదితర సామగ్రిని అందజేస్తు విద్యార్థులను ప్రోత్సహిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ వారికి వినుకొండ పట్టణంలో ని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి యశోద కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కు విశ్రాంత ఉపాధ్యాయులు గాండ్ల నాగేంద్రుడు సహకారం తో రోటరీ క్లబ్ మైకు సెట్ ను అందజేసినది .రోటరీ అధ్యక్షులు యేరువ వెంకట నారాయణ మాట్లాడుతూ రోటరీ విద్య , వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని , ముందు ముందు కూడా మరింత సహకారం అందించేందుకు కృషి చేస్తామని అన్నారు . కార్యక్రమంలో రోటరీ జోనల్ చైర్మన్ (ఎన్విరాన్మెంట్) ఆలా శ్రీనివాసరావు, రోటరీ డైరెక్టర్ మరియు ఆంగ్ల అధ్యాపకులు కరీముల్లా , క్లబ్ అడ్మినిస్ట్రేటర్ కూచి రామాంజనేయులు పాఠశాల ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.దాత నాగేంద్రుడు ని, రోటరీ అధ్యక్షుడు ని పాఠశాల వారు ఘనంగా సత్కరించారు.